TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 114 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | సోమవారం 30 సెప్టెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుంది.

### 'పింక్ పవర్ రన్ 2024'కు ముఖ్యఅతిథిగా హాజరైన సిఎం

- మహిళా సాధికారత కోసం రాష్ట్రప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు
- వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట
- బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు సుధారెడ్డి ఫౌండేషన్
- పింక్ పవర్ 5కె, 10కె రన్‌లో గెలుపొందిన వారికి సిఎం రేవంత్ రెడ్డి నగదు బహుమతులు



శాసనసభ / హైదరాబాద్ : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. మహిళా సాధికారత కోసం రాష్ట్రప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోందని వివరించారు. సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 'పింక్ పవర్ రన్ 2024' కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీటవేస్తోందని అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు సుధారెడ్డి ఫౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప

2 వ పేజీలో

## మీ కన్నీళ్లు చూస్తుంటే.. రాతి గుండె కూడా కరిగిపోతుంది..
## కానీ రేవంత్ గుండె ఎందుకు కరుగతలేదో




2

- కాంగ్రెస్ హస్తం గుర్తు తీసేసి.. బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి..
- నువ్వు కూల గొట్టే పేదల ఇండ్లు జీవిత కాలం కళ..
- కేసీఆర్ అండగా ఉంటారు.. మీరంతా ధైర్యంగా ఉండండి..

శాసనసభ / హైదరాబాద్ : మీ బాధ చూస్తుంటే.. నా కళ్లలో నీళ్లు వస్తున్నాయ్..మీ బాధలు వింటుంటే.. మీ కన్నీళ్లు చూస్తుంటే.. రాతి గుండె కూడా కరిగిపోతుంది..కానీ, రేవంత్ గుండె ఎందుకు కరుగతలేదో నాకు అర్థం కావాట్లేదు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మూసీ, హైడ్రా బాధితులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ నేతలు.. హైదర్‌షాకోట్‌లో బాధితుల ఇండ్లను పరిశీలించారు.

## విశాఖలో అంతర్జాతీయ షాపింగ్ మాల్
### లులు గ్రూప్ ఛైర్మన్ యూసుఫ్ అలీ



అమరావతి / శాసనసభ :'లులు' సంస్థను ఏపీకి ఆహ్వానించినందుకు ఆ సంస్థ ఛైర్మన్ యూసుఫ్ అలీ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబుతో 18 ఏళ్ల అనుబంధం ఉన్నట్లు గుర్తు చేసుకున్నారు. ఆయనతో శని వారం జరిపిన చర్చలు ఫలప్రదమ య్యాయయని అన్నారు. విశాఖలో అంతర్జాతీయస్థాయి షాపింగ్ మాల్ నిర్మిస్తామన్నారు. " షాపింగ్ మాల్‌లో 8 స్క్రీన్లతో ఐమాక్స్ మల్టీప్లెక్స్ నిర్మిస్తాం. విజయవాడ, తిరుపతిలో హైపర్‌మార్ట్‌లు నిర్మిస్తాం. ఏపీలో ఆధునిక ఆహారశుద్ధి కేంద్రాలు, లాజిస్టిక్ హబ్‌లు నిర్మిస్తాం" అని ఎక్స్ వేదిగా వెల్లడించారు.

## త్వరలోనే ఆర్టీసీలో మూడు వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం : మంత్రి పొన్నం



శాసనసభ / హైదరాబాద్ : త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసి టీజీ ఆర్టీసీలో మూడు వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో రీజియన్‌కు కేటాయించిన 35 సూపర్ లగ్జరీ ఎలక్ట్రికల్ బస్సులను సంస్థ వైస్ చైర్మన్, ఎండీ సజ్జనార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సభలో మంత్రి మాట్లాడారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థను లాభాల్లోకి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు.

2 వ పేజీలో

## మల్లికార్జున ఖర్గేకు ప్రధాని మోడీ ఫోన్.. ఏమన్నారంటే?

2



ఢిల్లీ / శాసనసభ : జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజున కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోగ్యం క్షీణించింది. కథువాలో జరిగిన ర్యాలీలో ప్రసంగించేందుకు ఆయన వచ్చారు. వేదికపై ఆయన మాట్లాడుతూ.. అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు.

## కూల్చివేతలపై హైడ్రా ప్రకటన..
## ఈ కూల్చివేతలకు హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదు.



శాసనసభ / హైదరాబాద్ : సంగారెడ్డి మల్కాపూర్ చెరువులో కూల్చివేతలు హైడ్రా చేపట్టలేదని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రకటన విడుదల చేశారు. ఈ కూల్చివేతలకు హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు.దీనిని హైడ్రాకు ముడిపెడుతూ సామాజిక మాధ్యమాల్లో వార్తలు రావడం విచారకరమని, హైడ్రా ఇలాంటి తప్పుడు వార్తలు ఖండిస్తోందని ఆయన అన్నారు. హైడ్రాను అప్రతిష్టపాలు చేయడానికి కొంతమంది చేస్తున్న ప్రయత్నాలను సామాజిక మాధ్యమాలు అనుసరించవద్దని విన్న విస్తున్నామన్నారు. హైడ్రాకు సంబంధం లేని ఘటనలను ఆపాదిస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ అప్రతిష్టపాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.


వివరాలు »»2లో

## బామ్మర్దికేమో అమృతం..! పేదలకు విషమా..!!
### రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని ఢిల్లీలో ఉన్న బీజేపీ కూడా కాపాడడం కష్టమే..ఆయన రాజీనామా చేయక తప్పదని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు.బామ్మర్దితో లీగల్ నోటీసు పంపితే.. నీ ఇల్లీగల్ దందాల గురించి మాట్లాడడం బంద్ చేస్తా అనుకుంటున్నావా..? అని కేటీఆర్ అడిగారు. బామ్మర్దికి అమృతం పంచి.. పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోమని తేల్చిచెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయన డిపార్ట్‌మెంట్‌లోనే ఆయన బామ్మర్ది శోద కంపెనీకి రూ. 1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది ముమ్మాటికీ నిజం. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7, 11, 13ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉల్లంఘించిన మాట నిజం. శోద అనే కంపెనీ గత రెండు సంవత్సరాలుగా రెండు కోట్ల రూపాయాలు మాత్రమే లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఢిల్లీలో ఉన్న నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే.. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది. ఆదర్శ్ కుంభకోణంలో అశోక్ చవాన్ లాగా, నువ్వు దొరికావు.. రాజీనామా తప్పదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## మూసీ ప్రక్షాళన..
### భారాస విమర్శలను తిప్పికొట్టిన మంత్రి శ్రీధర్ బాబు



శాసనసభ / హైదరాబాద్ : మూసీ ప్రక్షాలనపై భారాస నేతల విమర్శలను మంత్రి శ్రీధర్‌బాబు తిప్పికొట్టారు. ప్రజలను రెచ్చగొట్టేందుకు కొందరు అవకాశవాదులు తీవ్రంగా శ్రమిస్తున్నారని విమర్శించారు.గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్న ఆయన.. ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని పేర్కొన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళనపై ప్రతి జిల్లాలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఎలాంటి సందేహాలు వచ్చినా.. హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవచ్చున్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



ములుగు,శాసనసభ ప్రతినిధి : ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే. బర్లగూడెం గ్రామ పరిధిలోని యోగితానగర్ కు చెందిన నాగుల.చంద్రరావు ప్రధాన రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లింది. గ్రామస్తులు వెంటనే అంబులెన్స్ లో వెంకటాపురం ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు

# ఉదయాన్నే పరగడుపున పచ్చి కొబ్బరి తింటే గుండె జబ్బులు దూరం.



హైదరాబాద్, హెల్త్ (శాసనసభ ) : ప్రతిరోజు ఉదయాన్నే పరగడుపున పచ్చి కొబ్బరి ముక్కను తినడం వల్ల ఆరోగ్యానికి చాలా లాభాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. పచ్చి కొబ్బరిలో ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఫాస్పరస్ మరియు మెగ్నీషియం ఉంటాయి.పచ్చి కొబ్బరి తింటే సులభంగా బరువు తగ్గొచ్చు. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. జ్ఞాపకశక్తి మెరుగుపరిచి.. ఏకాగ్రతను పెంచుతుంది. గుండెకు సంబంధించిన జబ్బులు రాకుండా చేస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

# తెలంగాణకు మళ్లీ రెయిన్ అలర్ట్..



హైదరాబాద్, శాసన సభ ప్రతినిధి : తెలంగాణకు హైదరాబాద్ వాతావరణశాఖ మరోసారి రెయిన్ అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా రాగల రెండు రోజుల్లో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడుతాయని తెలిపిందినేడు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, నిర్మల్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని అన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేసారు.పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలకు అవకాశం ఉందని తెలిపారు. పిడుగులు కూడా పడే ఛాన్స్ ఉంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంటకు 40-50 కి. మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఉందన్నారు. ఇక ఉష్ణోగ్రతల విషయానికొస్తే.. తెలంగాణలో గరిష్ఠంగా 33 డిగ్రీల సెల్సియస్ ఉండే ఛాన్స్ ఉందని చెప్పారు. కనిష్ఠంగా 23 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు ఉంటాయని అన్నారు.హైదరాబాద్‌లో పొడి వాతావరణం ఉంటుందని.. ఉదయం ఎండగా ఉన్నా సాయంత్రానికి వాతావరణం చల్లబడి వర్షాలు కురిసే ఛాన్స్ ఉన్నట్లు చెప్పారు. అయితే భారీ వర్షాలకు మాత్రం అవకాశం లేదన్నారు. ఓ మోస్తరు జల్లులు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హైదరాబాద్ అతలాకుతలం అయిన సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. దీంతో రోడ్లపైకి వర్షం నీరు వచ్చి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. నేడు అంతగా వర్షాలు లేకపోవటంతో ప్రజలు ఊపిరి పీల్చుకోవచ్చు.ప్రస్తుత నైరుతి సీజన్‌లో ఇప్పటి వరకు తెలంగాణలో 71.73 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. అయితే ఈసారి వర్షాలు

# పేదోళ్లను అడ్డుపెట్టి బిల్డర్ల వ్యాపారం



శాసనసభ /హైదరాబాద్ : "హైదరాబాద్‌లో చెరువులు, నదీ గర్భాల్లో కూడా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిని ఇప్పటికైనా ఆపకపోతే భవిష్యత్తు తరాలకు పెద్ద ప్రమాదం వాటిల్లుతుంది. ఇది హైదరాబాద్‌కు ప్రాణాంతకంగా మారుతుంది. పేదోళ్లను అడ్డం పెట్టి బిల్డర్లు వ్యాపారం చేస్తున్నారు" అని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆరోపించారు. అమెరికా పర్యటనలో ఉన్న భట్టివిక్రమార్క.. సదరన్ కాలిఫోర్నియా తెలుగు కమ్యూనిటీ, స్థానిక కాన్సుల్ జనరల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో మాట్లాడారు. "హైదరాబాద్ అంటేనే గుట్టలు, చెరువులు, పార్కులు..! ఇళ్ల నిర్మాణం పేరిట గుట్టలు కనుమరుగైపోయాయి. చెరువులను కబ్జా చేసి ఇళ్లు కట్టారు. పార్కులనూ లేకుండా చేస్తున్నారుచెరువులే లేకుంటే.. ఇటీవల వరదలకు విజయవాడ నగరం చిక్కుకుపోయిన పరిస్థితే హైదరాబాద్‌కూ ఏర్పడుతుంది" అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ధన, మాన, ప్రాణ, ఆస్తులను కాపాడడం ప్రభుత్వం బాధ్యతని, అందులో భాగంగానే చెరువులను రక్షించి భవిషపక్కన జీవించడం ఎవరికి కూడా మంచిది కాదన్నారు. కాగా.. తెలంగాణలోని వనరులను గుర్తించి పద్ధతి ప్రకారం వినియోగిస్తామని, విద్య, వైద్యం, సేవా రంగాలను తీర్చిదిద్దుతామని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.గతంలో ఫ్యూడల్ మనస్తత్వంతో బందీ చేయబడిన రాష్ట్రాన్ని పూర్తి స్వేచ్ఛాయుత రాష్ట్రంగా మార్చామని, భవిష్యత్తులో ఈ విధానం కొనసాగుతుందన్నారు. ఎవరు ఏ భావజాలాన్నయినా వ్యక్తపరిచే వాతావరణాన్ని ఏర్పరిచామని వివరించారు. అమెరికాలో స్థిరపడిన తెలుగు వారి మేధస్సు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఉపయోగపడాలని, పెట్టుబడులు పెట్టి అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ప్రవాసీలను కోరారు. గతంలో ఫ్యూడల్ మనస్తత్వంతో బందీ చేయబడిన రాష్ట్రాన్ని పూర్తి స్వేచ్ఛాయుత రాష్ట్రంగా మార్చామని, భవిష్యత్తులో ఈ విధానం కొనసాగుతుందన్నారు. ఎవరు ఏ భావజాలాన్నయినా వ్యక్తపరిచే వాతావరణాన్ని ఏర్పరిచామని వివరించారు. అమెరికాలో స్థిరపడిన తెలుగు వారి మేధస్సు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఉపయోగపడాలని, పెట్టుబడులు పెట్టి అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ప్రవాసీలను కోరారు.

# హైదరాబాద్‌లో 'హైడ్రా' కూల్చివేతలు.. కమిషనర్ రంగనాథ్‌పై కేసు.



హైదరాబాద్ బ్యూరో,శాసనసభ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కూల్చివేతలపై నగర ప్రజల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. చెరువులను కబ్జా చేసి నిర్మించిన కట్టడాలను కూల్చాలని కొందరు అంటుండగా.. పేదల ఇండ్లు నిర్మించుకోవటానికి అక్కడ పర్మిషన్ ఇచ్చి ఇప్పుడు కూల్చేస్తారా? అని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైడ్రా కూల్చివేతలకు బయపడి కూకట్‌పల్లి శేషాద్రి నగర్ ప్రాంతానికి చెందిన బుచ్చమ్మ అనే మహిళ రెండ్రోజుల క్రితం ఆత్మహత్య చేసుకుంది. తన ముగ్గురు కూతుళ్లకు రాసిచ్చిన ఇండ్లు కూల్చేస్తారేమోనని భయపడి ఆమె ఆత్మహత్యకు పాల్పడింది.ఈ వ్యవహారంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో కేసు నమోదయింది. హైడ్రా అధికారులు ఇళ్లు కూల్చేస్తారన్న భయంతో తమ తల్లి సూసైడ్ చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. దీంతో 16063/IN%/224 కింద రంగనాథ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు NHRC తెలిపింది. కాగా బుచ్చమ్మ మరణానికి, హైడ్రాకు సంబంధం లేదని రంగనాథ్ ఇప్పటికే ప్రకటించారు. ఆమె ఇంటికి ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని చెప్పారు. తాను కూకట్‌పల్లి సీఐతో మాట్లాడానని.. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఆమె ఆత్మహత్య చేసుకుందని చెప్పారు. బుచ్చమ్మ మరణానికి హైడ్రాకు ఎటువంటి సంబంధం లేదని అన్నారు.హైడ్రా ఈ నగరానికి ఒక భరోసా అని.. పర్యావరణ పరిరక్షణతో నగర ప్రజలకు మెరుగైన జీవనం కల్పించే బాధ్యతాయుతమైన పాత్ర హైడ్రాదని అన్నారు. అనవసరంగా ఒక బూచిగా.. రాక్షసిగా చూపించవద్దని కోరారు. నగర ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవనం సాగించే హక్కును కాపాడడం. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రాను తీసుకువచ్చారన్నారు. ప్రకృతి విధ్వంశం చేసి జీవన ప్రమాణాలు దెబ్బతీసేవారిపై చర్యలకు హైడ్రా తీసుకుంటుందని చెప్పారు.

# మరో యూట్యూబర్‌పై అత్యాచార ఆరోపణలు.. కేసు పెట్టిన తెలంగాణ ఫోక్ సింగర్.



హైదరాబాద్:( శాసనసభ ప్రతినిధి ): ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్, యూట్యూబర్ హర్షసాయిలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు కావటం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. వారితో గతంలో సన్నిహితంగా మెలిగినవారే అత్యాచారం ఆరోపణలతో కేసులు పెట్టారు. ప్రస్తుతం జానీ మాస్టర్ పోలీసుల కస్టడీలో ఉండగా.. హర్షసాయి కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఇదిలా ఉండగానే మరో యూట్యూబర్, తెలంగాణ ఫోక్ సింగర్‌పై అత్యాచారం కేసు నమోదైంది. జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ ఫోక్ సాంగ్ రైటర్, సింగర్, జిల్లా సాంస్కృతిక సారథిలో ఉద్యోగిగా పని చేస్తున్న సుద్దాల మల్లిక్ తేజపై ఓ యువతి రేప్ కేసు పెట్టింది.గతంలో మల్లిక్‌తో కలిసి నటించటంతో పాటు యూట్యూబ్ ఛానెల్స్‌లో ఫోక్ సింగర్‌గా గుర్తింపు తెచ్చుకున్న సదరు యువతి తనను మోసం చేశాడని పోలీసులను ఆశ్రయించింది. తామిద్దరం కలిసి గతంలో యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించామని ఆ తర్వాత.. ఛానెల్ ద్వారా వచ్చే ఆదాయంలో ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకోవటంతో పాటు తనను బయటకు పంపించాడని ఫిర్యాదులో పేర్కొంది. తనను ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేసి పలుసార్లు స్టూడియో గదిలోనే అత్యాచారం చేశాడని ఆరోపించింది. తనకు సంబంధించిన యూట్యూబ్ ఛానల్, ఇన్‌స్టాగ్రామ్ ఐడీల పాస్‌వర్డ్‌లు మార్చి పెళ్లి చేసుకోవాలని వేధింపులకు గురి చేస్తున్నాడని జగిత్యాల పోలీసులకు ఫిర్యాదు చేసింది.గత మూడేళ్ల క్రితం తనను శారీరకంగా వాడుకొని ఇబ్బందులకు గురి చేశాడని.. ఈ ఏడాది ఆగస్టులోనూ మరోసారి తనపై బలత్కారం చేయబోయాడని ఆరోపించింది. అతడి బారి నుంచి తప్పించుకొని తాను ఇంటికి వెళ్లినట్లు చెప్పింది. అనంతరం తాను తన అమ్మమ్మ ఇంట్లో ఉండగా.. అక్కడకు వచ్చి నానా రచ్చ చేయటంతో పాటు తన కుటుంబసభ్యులను తీవ్రంగా దూషించాడని ఫిర్యాదులో వెల్లడించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే వీరిద్దరూ చాలా ఫోక్ సాంగ్స్‌లో కలిసి నటించారు

( మొదటి పేజీ తరువాయి )

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుంది




విషయమని ఆయన కొనియాడారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం కోసం మరిన్ని హాస్పిటల్స్ నిర్మించడంతోపాటు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తామని అన్నారు. మనమంతా కలిసి రాష్ట్ర మహిళలకు ఆరోగ్యకరమైన, మరింత సాధికారత గల భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సుధారెడ్డికి సిఎం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పింక్ పవర్ 5కె, 10కె రన్‌లో గెలుపొందిన వారికి సిఎం రేవంత్ రెడ్డి నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పిఎసి ఛైర్మన్ అరికపూడిగాంధీ, శాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి తదితరులు హాజరయ్యారు.మారథాన్‌లో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు : ఎం.ఇ.ఐ.ఎల్, సుధా రెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 3,5,10కిలో మీటర్ల మారథాన్‌లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. బ్రెస్ట్ (రొమ్ము) క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ రన్ నిర్వహించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభమైన మారథాన్ ఓల్డ్ ముంబయి జాతీయ రహదారి, ఐఎస్‌బీ రోడ్, టిఎన్‌ఓ కాలనీ మీదుగా కొనసాగి తిరిగి స్టేడియంకి చేరింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది పిల్లల, పెద్దల వరకు అందరూ గులాబీ రంగు దుస్తుల్లో ముస్తాబై పక్షి రూపంలో భారీ మానవహారంగా ఏర్పడి గిన్నిస్ వరల్ రికార్డులో చేరేందుకు ప్రయత్నించారు. యువత ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొంది.

# మీ కన్నీళ్లు చూస్తుంటే.. రాతి గుండె కూడా కరిగిపోతుంది.. కానీ రేవంత్ గుండె ఎందుకు కరుగతలేదో : హరీశ్ రావు



ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ధైర్యంగా ఉండండి.. ఆత్మవిశ్వాసం కోల్పోవద్దన్నారు. రేవంత్ ప్రభుత్వం.. మీ ఇండ్లు ముట్టుకోకుండా మేం అండగా ఉంటామని ధైర్యం ఇచ్చారు. బుల్డోజర్లు వచ్చినా.. జేసీబీలు వచ్చినా.. ముందు మిమ్మల్ని దాటి రావాలి. హైడ్రా పుణ్యామా అని ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మీరు అధైర్య పడొద్దు.. ప్రాణాలు తీసుకోవద్దు.. మీ ఇండ్లకు ఏం కాకుండా మేము అడ్డుపడతామని హరీశ్‌రావు భరోసానిచ్చారు. కాంగ్రెస్ హస్తం గుర్తు తీసేసి.. బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి..1994లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే బాధితులందరికీ అనుమతులిచ్చిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి.. మీ తప్పిదాలకు పేదలకు ఎందుకు బలికావాలి..? ఇందిరమ్మ పాలన అంటే%ా% పేదలకు కూడు, గుడ్డ, నీడ ఇచ్చేది. కానీ మీ ఇందిరమ్మ పాలన పేదల బతుకులు కూల్చే ప్రయత్నం చేస్తున్నావ్. తెలంగాణలో బుల్డోజర్ రాజ్యం నడుస్తోంది. కాంగ్రెస్ హస్తం గుర్తు తీసేసి, బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి అని హరీశ్‌రావు సూచించారు.నువ్వు కూల గొట్టే పేదల ఇండ్లు జీవిత కాలం కళ..దేశాన్ని కాపాడటం కోసం సరిహద్దులో పోరాటం చేసిన ైనికులు.. ఇప్పుడు ఇండ్లు కాపాడుకునేందుకు పోరాటం చేయాల్సి వస్తుంది. రేవంత్‌రెడ్డి.. నీ ప్రభుత్వ జీవిత కాలం ఐదేండ్లు మాత్రమే.. కానీ నువ్వు కూల గొట్టే పేదల ఇండ్లు జీవిత కాలం కళ. ముందు నువ్వు ఇచ్చిన హామీలు నెరవేర్చు.. వృద్ధులకు పింఛన్, రైతులకు రైతుబంధు, మహిళలకు 2500 ఇవ్వు, ఉద్యోగులకు డీఏ ఇవ్వు, దానికి లేని డబ్బులు మూసీ సుందరీకరణకు లక్షా యభై వేల కోట్లు ఎక్కడికెళ్లి వచ్చినయ్..? అని హరీశ్‌రావు నిలదీశారు.కేసీఆర్ అండగా ఉంటారు.. మీరంతా ధైర్యంగా ఉండండి..రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎండగడుతామని హరీశ్‌రావు తెలిపారు. అవసరమైతే ఏరియాకు ఒక ఎమ్మెల్యే ఉండి మీ ఇండ్లు కాపాడుతాం.. మూసీని ఆక్రమించి ఆరు పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కడుతుంటే ఎందుకు కూలగొట్టల్లే. బలిసినోళ్ల దగ్గరుండి కట్టిస్తున్నావ్.. పేదల ఇండ్లకు మాత్రం నోటీసులిస్తావా.. పేదలకు బీఆర్ఎస్ పార్టీ, అధినేత కేసీఆర్ అండగా ఉంటారు.. మీరంతా ధైర్యంగా ఉండండి అని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు.

# ఆర్టీసీ కార్మికులకు గుడ్ న్యూస్.. త్వరలో పీఆర్సీ, కారుణ్య నియామకాలు..



శాసనసభ / హైదరాబాద్: ఆర్టీసీ లో ఉద్యోగులు ,కార్మికులకు పీఆర్సి ,కారుణ్య నియామకాలు కూడా అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ గుడ్ న్యూస్ చెప్పారు.కరీంనగర్ జిల్లా అంబేద్కర్ స్టేడియంలో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం ,డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 500 ఎలక్ట్రిక్ బస్ లని మొదటి విడత గా ప్రారంభిస్తున్నామన్నారు. జేబీఎం సంస్థ తో ఆర్టీసీ ఒప్పందం చేసుకుందన్నారు. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ ఎలక్ట్రిక్ బస్ లను ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు లోపల ఒక్క డిజిల్ బస్ కూడా ఉండకుండా ప్రణాళికలు చేస్తున్నమని తెలిపారు. హైదరాబాద్ లో అన్ని ఎలక్ట్రిక్ బస్ లు నడిపేలా చూస్తామన్నారు. విప్లవాత్మక మార్పులు చేస్తూ ఆర్టీసీ ని మెరుగు పరుస్తామని తెలిపారు. రాష్ట్ర మహా లక్ష్మి పథకం ప్రారంభించిన నాటి నుండి రూ.3200 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం మహిళలు చేశారన్నారు. ఆర్టీసీ బస్ లకి ఇప్పుడు డిమాండ్ పెరిగిందన్నారు. ఆర్టీసీ %-% ప్రభుత్వం కలిపి త్వరలోనే బస్ ల కొనుగోలు చేస్తామన్నారు. ఆర్టీసీ లో ఉద్యోగులు, కార్మికులకు పీఆర్సి ,కారుణ్య నియామకాలు కూడా అమలు చేస్తామన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

## త్వరలోనే ఆర్టీసీలో మూడు వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం : మంత్రి పొన్నం



అందులో భాగంగా డీజీల్ భారాన్ని తగ్గించుకోవడంతోపాటు కాలుష్య రహితం కోసం 2,500 ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేయగా, వెయ్యి బస్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు ప్రస్తుతం జంట నగరాల్లో 500బస్సులు నడుస్తున్నాయని, రానున్న రోజుల్లో డీజీల్ బస్సులను పూర్తిగా తొలగిస్తామన్నారు. భవిష్యత్ తరాలను కాలుష్యరహిత వాతవారణం అందించడానికి ఎలక్ట్రికల్ బస్సులను తీసుకు వస్తున్నామని తెలిపారు.దసరాలోగా ఉద్యోగులకు బాండ్ల రూపంలో ఉన్న బకాయిలు చెల్లిస్తామన్నారు. మహా లక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 92కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకోగా, సంస్థకు రూ.3,200కోట్ల ఆదాయం చేకూరిందన్నారు. గ్రామ సమాఖ్య సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయిస్తామని తెలిపారు.

# కూల్చివేతలపై హైడ్రా ప్రకటన.. ఈ కూల్చివేతలకు హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదు.



సంగారెడ్డి ఘటనలో హోం గార్డ్ కి గాయమై చనిపోతే. హైడ్రా బలి తీసుకుంది అని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడం దురదృష్టకరమని, కూల్చివేతలు అన్నీ హైడ్రా కు ముడి పెట్టవద్దని ఆయన సూచించారు. అంతేకాకుండా. ఇటీవల కూకట్‌పల్లి చెరువు పరిసరాల్లో ఇంటిని కూల్చి వేస్తారేమో అని బుచ్చమ్మ అనే మహిళా ఆత్మహత్య చేసుకోవడాన్ని కూడా హైడ్రాకు ఆపాదించారని, హైడ్రా నోటీసులు కూడా ఇవ్వలేదని ఆయన వెల్లడించారు. అదిలాబాద్ జిల్లాలో కూల్చివేతలు జరిగిన హైడ్రాకు ఆపాదిస్తూ సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు వస్తున్నాయని, ఔటర్ రింగు రోడ్డు వరకే హైడ్రా పరిధి అనేది అందరూ గ్రహించాలన్నారు హైడ్రా కమిషనర్ రంగనాథ్.

# మల్లికార్జున ఖర్గేకు ప్రధాని మోడీ ఫోన్.. ఏమన్నారంటే?



స్పృహతప్పి పడిపోబోగా.. ఆయన పక్కనున్న భద్రతా సిబ్బంది, వేదికపై ఉన్న ఇతర కాంగ్రెస్ నాయకులు సకాలంలో ఆయన దగ్గరకు వెళ్లి పట్టుకున్నారు. మంచి నీళ్లు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగాన్ని కొంతసేపు నిలిపివేశారు.కోలుకున్న తర్వాత ఆయన మాట్లాడుతూ.. " నేను ఎనభైలలో ఉన్నాను. ఇప్పుడే మరణించను. ప్రధాని మోడీని అధికారం నుంచి దించే వరకు బతికే ఉంటాను. ఖర్గేకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిపారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. ఇదిలా ఉండగా.. ఈ ఘటన అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఖర్గేకు ఫోన్ చేశారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఖర్గే త్వరగా కోలుకోవాలని ప్రధాని ఆకాంక్షించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తన ఆరోగ్యం గురించి ఖర్గే మోడీకి వివరించినట్లు సమాచారం.

3 SHASANA SABHA TELUGU DAILY
శాసనసభ
తెలుగు దినపత్రిక
సోమవారం 30 సెప్టెంబర్ - 2024

# హైడ్రా బుల్డోజర్లు మా పైనుంచే వెళ్లాలి



శాసనసభ /హైదరాబాద్ : నిరుపేదల ఇళ్లను కూల్చడమే ఇందిరమ్మ రాజ్యామా..? అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. హైడ్రా బుల్డోజర్లు ముందు బీజేపీ నేతలు, కార్యకర్తలపై నుంచే పేదల ఇళ్ల వద్దకు వెళ్లాలని అన్నారు. హైడ్రాపై ప్రభుత్వం పునః సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నగరానికి వచ్చిన తర్వాత ప్రణాళికలు రూపొందిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాటం చేస్తామని చెప్పారు.ప్రధాని మోదీ 74వ జన్మదినం సందర్భంగా ఆదివారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా పక్వాడ ఫొటో ఎగ్జిబిషన్‌ను సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నదని ఆరోపించారు. కలెక్టరేట్లు, ఫైర్ స్టేషన్ల నిర్మాణం పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల స్థలాలను గుంజుకుందని.. ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని సంజయ్ మండిపడ్డారు. ఈ నెల 17న ప్రధాని మోదీ జన్మదినం నుంచి అక్టోబరు 2 గాంధీ జయంతి వరకు పలు సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు.

# సామాన్యుల కోసమే రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన




శాసనసభ /హైదరాబాద్ : రాష్ట్రంలో గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరిచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, బలోపేతం చేసే దిశగా పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. సామాన్యులకు, రైతులకు మేలు జరిగేలా కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నామని, ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తు చివరి దశకు చేరుకుందని అన్నారు. శామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో ఆదివారం నాడు 33 జిల్లాల తహశీల్దార్లతో మంత్రి ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలు కాపాడే విషయంలో పేదలకు సహాయం అందించడంలో రెవెన్యూ యంత్రాంగం పనితీరు మరింత మెరుగుపడాలని, మరింత వేగం పెరగాలని అన్నారు. ఒక్క అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సిబ్బంది పూర్తిగా సహకరించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ ఉద్యోగులు మరింత పట్టుదలతో సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుంది రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు, అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారులను నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని అన్నారు. ప్రజలు కోరుకుంటున్న దిశలో రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే రైతులు, పేదలు, సామాన్యులకు వీలైనంత మేరకు చేయగలిగినంత సపపెహామీ ఇచ్చారు. అలాగే రెవెన్యూ సిబ్బంది కోసం నగరంలో ట్రైనింగ్ సెంటంకల్పించడంతో పాటు రెగ్యులర్ స్టాఫ్, పదోన్నతులు, కోర్టు ఖర్చులు, అద్దె భవనాలు, అద్దె వాహన బకాయిలతో పాటు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహశీల్దార్ల బదిలీలపై ఉద్యోగ సంఘాలతో చర్చించి త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# పేదల ఇళ్ల జోలికి వెళ్లడం తొందరపాటు నిర్ణయమే



శాసనసభ /హైదరాబాద్ : పేదల ఇళ్ల జోలికి వెళ్లడం తొందరపాటు నిర్ణయమే అవుతుందని, బాధితుల్లో భరోసా కల్పించేందుకు నిజనిర్ధారణ కమిటీ వేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరనున్నట్టు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చెప్పారు.బంజారాహిల్స్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చెరువులు, కుంటలను కాపాడేందుకు హైడ్రాను ఏర్పాటు చేశారని, కానీ అధికారులు పేదలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. జలవిహార్, పార్క్ హెూటల్.. శిఖం భూమిలో ఉన్నాయని వాటిని ఎందుకు కూల్చరని ప్రశ్నించారు. వీటి పక్కనే బఫర్ జోన్‌లో ప్రదీప్ కన్‌స్ట్రక్షన్ పది అంతస్తులు.. శోభా బిల్డర్స్‌కు 15 అంతస్తుల నిర్మాణాలు ఉన్నాయని.. అప్పట్లో కేటీఆర్ వీటికి ఎలా అనుమతులు ఇచారని నిలదీశారు.హైడ్రా పేరిట బీఆర్ఎస్, బీజేపీ ప్రజలను భయపెడుతున్నాయని, అందరి ఇళ్లు కూల్చేస్తారంటూ దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. గత సీఎం కేసీఆర్ కూడా భవిష్యత్తులో మూసీ నది పొంగితే తీవ్ర అనర్థం వాటిల్లే ప్రమాదం ఉందని ఓ సర్వే ద్వారా గుర్తించారని చెప్పారు. అప్పట్లో 12వేల మంది నిర్వాసితులను వేరే చోటుకు తరలించాలని భావించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదన్నారు. గతంలో బఫర్ జోన్‌లో అక్రమ కట్టాడాలను కూల్చివేయాలని చెప్పిన హరీశ్ ఇప్పుడు మాట మార్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని 10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెసలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇప్పటికే తమపై ఉన్న కేసును చూపించి బీఆర్ఎస్ అధిష్ఠానం వారిని ఆపుతోందని, ఆలస్యమైనా వారు కాంగ్రెసలో చేరడం ఖాయమని చెప్పారు.

# మల్లన్నసాగర్‌లో వారేం చేశారు?: శ్రీధర్‌బాబు



శాసనసభ /హైదరాబాద్ : పేదలను నిలబెట్టాలన్నదే తమ ప్రభుత్వం ఉద్దేశమని, పడగొట్టాలని కాదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.మూసీ రివర్‌బెడ్‌లోని అక్రమ నిర్మాణాలను మాత్రమే తొలగిస్తున్నామని.. నిర్వాసితులకు న్యాయం చేసే బాధ్యత తమదని, వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించనున్నామని ఆయన వెల్లడించారు. భూనిర్వాసితులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎసకు లేదన్నారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు బీఆర్ఎస్ ప్రభుత్వం.. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వకుండా కొత్త జీవోను తేవడంతో.. అప్పట్లో మల్లారెడ్డి అనే రైతు చితి పెట్టుకుని ఆహుతయ్యాడని గుర్తుచేశారు. సీఎల్పీ మీడియా హాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతోనే చెరువుల్లో, మూసీ నదిలో ఉన్న ఆక్రమణలు తొలగిస్తున్నామన్నారు. మూసీ నదిలో గోదావరి నీళ్లను ప్రవహింపజేసి నదికి ఇరువైపులా రోడ్లు వేస్తామన్నారు. మూసీపైన ఫ్లై ఓవర్లు, పీపీపీ పద్ధతిలో నిర్మాణాలూ ఉంటాయని చెప్పారు. 'వాక్ టు వర్క్' పద్ధతిలో ఉపాధినీ కల్పిస్తామన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయం చూపిస్తున్నామని, దీనికి సంబంధించి 12 ఎన్జీవోల ప్రతినిధులతో సంప్రదింపులూ చేస్తున్నామని చెప్పారు. సొంత ఇళు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామన్నారు. అంగన్ వాడీ కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తామని, వారి పిల్లలను ఆరేళ్ల పాటు చదివిస్తామని చెప్పారు. స్వయం సహాయక మహిళా గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తామన్నారు.హైడ్రాతో పేదలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని.. బిల్డర్ల చేతిలో మోసపోయిన పేద, మధ్యతరగతి వారి నివాసాల విషయంలో ప్రభుత్వం తొందరపడబోదని, ఎవరూ ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. మూసీ, హైడ్రాల విషయంలో అనుమానాల నివృత్తి కోసం అన్ని కలెక్టరేట్లలో హెల్ప్‌డెస్కలను ఏర్పాటు చేస్తామన్నారు. మూసీ, హైడ్రాపై చట్టబద్ధంగా, ప్రణాళికాయుతంగా ముందుకు వెళుతున్నామని, నిర్మాణాలకు అడ్డగోలుగా అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు ఉంటాయని చెప్పారు. అపార్ట్‌మెంట్ నిర్వాసితులకు ఎలా న్యాయం చేయాలనే అంశంపై సీఎం రేవంత్ ఆలోచిస్తున్నారని.. బిల్డర్ల చేతిలో మోసపోయిన వారి విషయంలో ప్రభుత్వం మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తుందని వెల్లడించారు.మూసీ ప్రాజెక్టుకు సంబంధించి బ్లూ ప్రింట్ తయారైదని, పనులు పారదర్శకంగా జరుగుతాయని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మూసీ ప్రక్షాళన చేస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా చెప్పిందని, కానీ చేయలేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ పని తమ ప్రభుత్వం చేస్తుంటే ఆ పార్టీ అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. హైదరాబాద్ వాసులు మురికి కంపులోనే ఉండాలా అంటూ బీఆర్ఎస్ పార్టీని నిలదీశారు. "బుల్డోజర్ పాలసీని అమలు చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం. మా ప్రభుత్వంలో అక్రమ నిర్మాణాలపైకే బుల్డోజర్ పోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు, మల్లన్న సాగర్ నిర్వాసితులపైకి బుల్డోజర్లు పోయాయి. మేము ప్రజాస్వామ్యస్ఫూర్తితో వెళుతుంటే..బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు" అని ధ్వజమెత్తారు.

# జమ్మికుంటలో ట్రా'ఫికర్'




జమ్మికుంట శాసనసభ / జమ్మికుంటలో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. ఇరుకు రోడ్లలో భారీ వాహనాల రాకపోకలు, ప్రధాన రహదారిపై వారసంత, పాత కూరగాయాల మార్కెట్ రోడ్డులో భారీ వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది.పోలీసులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. జమ్మికుంట పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి ఎంట్రెన్స్ నుంచి గాంధీ చౌరస్తా మినహా మిగితా ప్రధాన రహదారులన్ని ఇరుకుగా మారాయి. పట్టణ నడిబొడ్డున ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఇరువైపుల రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. ఇరుకుగా ఉన్న రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండడంతో పరిస్థితి మరింత జఠిలంగా తయారైంది.కోరపల్లి రోడ్డులోని పాత కూరగాయాల మార్కెట్ రోడ్డులోకి భారీ వాహనాలు ప్రవేశించాయంటే ట్రాఫిక్ స్తంభించిపోతోంది. వీణవంక రోడ్డులో ప్రతి మంగళవారం ఏర్పాటు చేసే వారసంతతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి ఆ రోడ్డు దాటాలంటే సుమారు 30 నిమిషాలు పడుతుంది. ఉత్తర తెలంగాణలో రెండో పెద్ద వ్యవసాయ మార్కెట్ జమ్మికుంటలో ఉంది. చుట్టు పక్కల గ్రామాలతో పాటు ఇతర జిల్లాల నుంచి రైతులు పెద్ద ఎత్తున వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకు వస్తుంటారు. జిన్నింగ్, ధాన్యం మిల్లులు, ఎఫ్‌సీఐ ఉండడంతో ఇతర రాష్ట్రాల నుంచి భార్టీ లోడ్లతో లారీలు రాకపోకలు కొనసాగుతూ ఉంటాయి. బైపాస్‌లో వెళ్లాల్సిన భారీ వాహనాలు పట్టణంలోకి ప్రవేశిస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. పోలసులు స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# కూల్చివేతల పేరిట అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించకండి..



శాసనసభ / సంగారెడ్డి జిల్లా: హైడ్రా అధికారులకు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అల్టిమేటం జారీ చేశారు. హైడ్రా పేరుతో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించకండి అని హెచ్చరించారు.సంగారెడ్డి నియోజకవర్గంలో కూల్చివేతల పేరిట అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించకండి అని జగ్గారెడ్డి అన్నారు.ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రా ఔటర్ రింగ్ రోడ్డు లోపలికే పరిమితమని చెప్పారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు హైడ్రా విషయంలో ఎలాంటి భయాందోళనలు అక్కర్లేదని స్పష్టం చేశారు.సంగారెడ్డి ప్రజలకు తాను అండగా ఉంటానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.ప్రజల్లో అవగాహన కల్పించాల్సింది..కూలగొట్టే ముందు హైడ్రా అక్కడి వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలియజేస్తే ఇంత ఇబ్బంది అయ్యేది కాదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. చిన్న చిన్న ఘటనలు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నాయన్నారు. ఒక చిన్నారి తన పుస్తకాలు ఇంట్లో ఉన్నాయని బోరున ఎడ్చిందని... ఈ ఘటన తనకు చాలా బాధ అనిపించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి పనులు చేసినప్పుడు ఎవరూ మాట్లాడలేదని అన్నారు.నిజనిర్ధారణ కమిటీ వేయాలి..హైడ్రా కూల్చివేతలపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతానని, హైడ్రా కాస్త ముందే మెల్కొంటే ప్రజల్లో అభద్రతా భావం వచ్చేది కాదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మూసీలో ఆక్రమణలు ఉన్నాయని మంత్రిగా కేటీఆర్ చెప్పలేదా అని ప్రశ్నించారు. క్రమకట్టడాలను కూల్చేస్తామని కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని మర్చిపోయారా అని నిలదీశారు. అక్రమ కట్టడాలకు బీఆర్ఎస్ హయాంలో విచ్చలవిడిగా పర్మిషన్ ఇచ్చారని, కూల్చివేతలపై కాంగ్రెస్ పార్టీ కూడా మరింత లోతుగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించారు.పేదల ఇళ్లను కూల్చకూడదు..మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చడం సరికాదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మురికివాడల జోలికి వెళ్లొద్దని ముందే చెప్పానని.. జలవిహార్, ఐమాక్స్ లాంటివి చాలా ఉన్నాయన్నారు. మూసీ నిర్వాసితులకు కౌన్సిలింగ్ ఇచ్చి.. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల తర్వాత ఖాళీ చేయించాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇళ్లకు రెడ్‌మార్క్ చేయడం కచ్చితంగా తొందరపాటు చర్యే అని అన్నారు. కూల్చిన ఇళ్లకు అక్కడే నివాసాలు కల్పిస్తే మంచిదని, ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళతానని దానం నాగేందర్ అన్నారు.

# బుచ్చమ్మ మృతి..హైడ్రా చేసిన హత్యే: ఈటల రాజేందర్



శాసనసభ / హైదరాబాద్: కూకట్ పల్లి నల్లచెరువు హైడ్రా బాధితురాలు బుచ్చమ్మది ఆత్మహత్య కాదని ముమ్మాటికి ప్రభుత్వ హత్యనని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఇది హైడ్రా చేసిన హత్యేనని, ఇకనైనా ప్రభుత్వం సృష్టిస్తున్న విధ్వంసాన్ని ఆపాలని ఈటల డిమాండ్ చేశారు. 'హైడ్రా భయంతో మహిళ ఆత్మహత్య' అని ఓ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఆయన హైడ్రాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై ఆయన బుచ్చమ్మ మరణం తీవ్రంగా బాధిస్తుందని, దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి వహించాలని అన్నారు. వారి ఉసురు ఊరికే పోదని, అనాలోచిత నిర్ణయాలు, అడ్డగోలు కూల్చివేతలు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నల్లచెరువు దగ్గర వారికి ఉన్నది పట్టా భూమి అని, కష్టపడి ఇళ్లు కట్టి కూతుళ్లకు కట్నం కింద ఇచ్చుకున్నారని తెలిపారు. ఆ ఇళ్లు కూలగొడతామని అధికారులు బెదిరించడంతో ఆమె తనువు చాలించిందని అన్నారు. ఇది హైడ్రా చేసిన హత్యేనని మండిపడ్డారు. ఇక నల్లచెరువు దగ్గరికి నేను వెళ్ళినప్పుడు బుచ్చమ్మ ఆమె కూతుళ్ళు, అల్లుళ్ళు అందరూ వచ్చి భోరున ఏడ్చారని పేర్కొన్నారు. బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ధైర్యంగా ఉండాలని, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంతేగాక హైడ్రా పేరిట ప్రభుత్వం సృష్టిస్తున్న విధ్వంసం ఇకనైనా ఆపాలని ఈటల హెచ్చరించారు.

# మెరిసేదంతా బంగారం కాదు!
# పట్టించుకోని విజిలెన్స్, కల్తీ నిరోధకశాఖ అధికారులు

శాసనసభ /హైదరాబాద్ : బిస్కెట్ బంగారం అంటేనే నాణ్యతకు పేరు. ఐఎసఐ బ్రాండ్ ఉన్న 24 క్యారెట్ల బిస్కెట్ బంగారంలో 99.9శాతం స్వచ్ఛత ఉంటుంది. బిస్కెట్ బంగారం అంటే ఎవరైనా నమ్మకంగా ఇట్టే కొనుగోలు చేస్తుంటారు. ఇందులో కల్తీ ఉండదనేది వినియోగదారుల నమ్మకం. కొంతమంది కుటుంబ అవసరాలకోసం, ఇంట్లో జరిగే శుభకార్యల కోసం బిస్కెట్ బంగారం కొనుగోలు చేస్తుండగా, మరికొంత మంది పెట్టుబడిగా కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాదిగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గుల నేపథ్యంలో కొంతమంది మధ్యవర్తి వ్యాపారులు ఈ బిస్కెట్ బంగారాన్ని సైతం కల్తీ చేస్తున్నట్టు తెలుస్తోంది.ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, భువనగిరి, దేవరకొండ, సూర్యాపేట, చండూర్, మాల్, హాలియ, చౌటుప్పల్ వంటి ప్రధాన ప్రాంతాలకు చెందిన జ్యూయలరీ దుకాణాల యజమానులు బిస్కెట్ బంగారాన్ని హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కొనుగోలు చేసి తీసుకువస్తుంటారు. అయితే మిర్యాలగూడలో మాత్రం కొంతమంది మధ్యవర్తి వ్యాపారులు హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కొనుగోలు చేసిన బంగారాన్ని మిర్యాలగూడలో కల్తీ చేసి నల్లగొండలోని జ్యూయలరీ షాపులకు, స్వర్ణకారులకు విక్రయిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. అయితే మధ్యవర్తి వ్యాపారుల వద్ద కొనుగోలు చేసిన ఈ బిస్కెట్ బంగారం నాణ్యంగానే ఉంటుందని నమ్మకంగా కొనుగోలు చేసిన స్వర్ణకారులు సైతం కల్తీ వెలుగులోకి రావడంతో నివ్వెర పోతున్నారు.ఇటీవల నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి, స్థానిక జ్యూయలరీ దుకాణంలో కొనుగోలు చేసిన బిస్కెట్ బంగారాన్ని వస్తువు తయారీ కోసం కరిగించేందుకు బట్టి వద్దకు తీసుకెళ్లాడు. 10 గ్రాములకు 0.500ఎంఎల్‌జీ బంగారం తరుగు వచ్చింది. బిస్కెట్ బంగారం కరిగిస్తే ఏ మాత్రం తరుగుపోకూడదు కదా? ఎందుకు అలా జరిగిందని ప్రశ్నించిన అతడు బట్టీ యజమానితో గొడవపడ్డాడు. ఈ విషయం స్వర్ణకారుల సంఘం దృష్టికి వెళ్లింది. ఆ తర్వాత నుంచి బంగారాన్ని కరిగించే బట్టీ షాపు యజమానులు బిస్కెట్ బంగారాన్ని తెస్తే మీరే కరిగించుకోండంటూ బట్టీనే అప్పగిస్తున్నారు. లేదంటే తాము కరిగించేది లేదని కరాఖండిగా చెబుతున్నారు. జిల్లా కేంద్రానికి చెందిన ఓ స్వర్ణకారుడు వారం రోజుల క్రితం నల్లగొండలో కొనుగోలు చేసిన బిస్కెట్ బంగారంపై అనుమానంతో పరీక్షకు పంపాడు. అయితే ఆ బిస్కెట్ బంగారంలో కల్తీ ఉందని రిపోర్టు వచ్చింది. దీంతో ఆ స్వర్ణకారుడు సంఘం దృష్టికి తీసుకెళ్లాడు. సంఘ నాయకులు అతడికి సర్ది చెప్పడంతో పాటు సదరు వ్యాపారులను కూడా హెచ్చరించడంతో విషయం సద్దుమణిగినట్టు తెలిసింది.క్యాష్ ఉంటేనే బిస్కెట్ బంగారం డిజిటల్ పేమెంట్స్ ద్వారా వ్యాపార లావాదేవీలు చేస్తే పారదర్శకంగా ఉండడంతో పాటు ప్రభుత్వ పనులు కూడా ఎగ్గొట్టే అవకాశం ఉండదు. ఈ ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం డిజిటల్ పేమెంట్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చింది. అయితే జిల్లాలో బిస్కెట్ బంగారం వ్యాపారులతో పాటు జ్యూయలరీ దుకాణాల యజమానులు డిజిటల్ పేమెంట్‌లను అంగీకరించడం లేదు. లిక్విడ్ క్యాష్ ఉయవురు ఆరోపిస్తున్నారు.కనిపించని విజిలెన్స్, కల్తీ నిరోధకశాఖ అధికారులు నమ్మకానికి మారుపేరైనా బిస్కెట్ బంగారం జిల్లాలో జోరుగా కల్తీ జరుగుతున్నా నివారించాు పేర్కొంటున్నారు. వారికి కానుకలు అందుతుండటంతో తనిఖీలు చేయడం లేదని, ఆన్‌లైన్ పేమెంట్స్‌ను తిరస్కరిస్తున్న వ్యాపారులపై దృష్టి సారించాల్సిన వాణిజ్యపన్నులశాఖ_లో అనుభవం ఉన్న స్వర్ణకారులు సైతం అయోమయానికి గుంపరీక్షకుపంపిస్తే రిపోర్టు 99.8శాతం స్వచ్ఛం గా ఉన్నట్టు రిపోర్టు వస్తున్నా, వాటిని నగల తయారీకి కరిగిస్తే కల్తీ వ్యవహారం వెలుగులోకి వస్తోంది. ఇలాంటి చేదు అ నుభవాలు జిల్లాలో ఎంతోమందికి స్వర్ణకారులకు ఎదురైనట్లు స మాచారం. అయితే ఈ కనపడని కల్తీ బిస్కెట్ బంగారంతో స్వర్ణకారులు సైతం అయోమయానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి





బంగారాన్ని కొనుగోలు చేసిన వినియోగదారులు ఎంతమంది నష్టపోయారో తెలియని పరిస్థితి నెలకొంది.జాగ్రత్తగా ఉండాలని వాట్సప్ గ్రూపుల్లో సందేశాలు ప్రస్తుతం బంగారంలో ధరల హెచ్చుతగ్గుల ప్రభావంతో మిర్యాలగూడ, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులు కల్తీ బంగారాన్ని విక్రయిస్తున్నట్టు వెలుగులోకి రావడంతో స్వర్ణకారులందరూ కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పలు స్వర్ణకార సంఘాల వాట్సప్ గ్రూపుల్లో ఈ సమాచారం వైరల్ అవుతోంది. నాణ్యత లోపించిన బిస్కెట్ బంగారం విషయం సంఘం దృష్టికి వచ్చినందున, ఈ విషయాన్ని తెలియజేస్తున్నామని, అంతా జాగ్రత్తగా ఉండాలని వాట్సప్ గ్రూపుల్లో పలువురు హెచ్చరిస్తున్నారు.బిస్కెట్ బంగారం కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలి : చొల్లేటి హరిప్రసాద్, నల్లగొండ పట్టణ స్వర్ణకార సంఘ అధ్యక్షుడు బంగారం ధరల హెచ్చుతగ్గుల కారణంగా నాణ్యత లోపించే అవకాశం కాస్త ఉండొచ్చు. బిస్కెట్ బంగారంలో కల్తీ 10 ఏళ్ల క్రితం కూడా వెలుగుచూసింది. అప్పట్లో అధికారులు నిర్వహించిన దాడుల కారణంగా సద్దుమణిగింది. అయితే స్థానికంగా ఉండే నమ్మకమైన స్వర్ణకారుడి వద్దే వినియోగదారులు బిస్కెట్ బంగారం కొనుగోలు చేయాలి. అతడి వద్దే నగలకు ఆర్డర్ ఇస్తే మరింత బాగుంటుంది. ఏదైనా లోపం జరిగితే ప్రశ్నించేందుకు అవకాశం ఉంటుంది. దూరప్రాంతాల వ్యాపారుల వద్ద ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయకపోవడం మంచిది.

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక



# వరద బాధితులకు 'మంచు' ఫ్యామిలీ విరాళం.. చంద్రబాబు బొమ్మ గీసి గిఫ్ట్ ఇచ్చిన విష్ణు

భారీ వర్షాలు, వరదలతో ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలు అల్లాడిపోయాయి. వరదల కారణంగా చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది నిరాశ్రయులై రోడ్డున పడ్డారు.దీంతో బాధితులకు చేయూతనందించేందుకు పలువురు సినీ ప్రముఖులు ముందుకు వచ్చారు. భారీ మొత్తంలో విరాళాలు ప్రకటించారు. ఈ క్రమంలో మోహన్‌బాబు రూ.25 లక్షలు విరాళంగా ఇస్తానని ప్రకటించారు. తాజాగా ఆ చెక్కును ఏపీ సీఎం చంద్రబాబుకు అందజేశారు మోహన్ బాబు. తన కుమారుడు మంచు విష్ణుతో కలిసి అమరావతి వచ్చిన మోహన్ బాబు. చంద్రబాబుకు రూ.25 లక్షల చెక్కు అందజేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు మంచు విష్ణు. ఇదే సందర్భంగా తాను స్వయంగా గీసిన చంద్రబాబు



చిత్రాన్ని సీఎంకు బహుమతిగా ఇచ్చినట్లు విష్ణు తెలిపాడు. అలాగే చంద్రబాబు ఆటో గ్రాఫ్ ను కూడా తీసుకున్నట్లు పేర్కొన్నాడు. ' ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కలిసే భాగ్యం దక్కింది. ఏపీలో వరద బాధితుల రిలీఫ్ ఫండ్ కు రూ.25 లక్షల చెక్ అందించాం. కన్నప్ప చిత్ర విశేషాలతో పాటు, ఇంకా అనేక సంగతులు చంద్రబాబు గారితో మాట్లాడాం. నేను గీసిన ఆయన బొమ్మపై ఆటోగ్రాఫ్ కూడా ఇచ్చారు. చంద్రబాబు గారికి మరింత శక్తి లభించాలని కోరుకుంటున్నాను' అని ట్వీట్ చేశారు మంచు విష్ణు.ఇక ల విషయానికి వస్తే.. మంచు విష్ణు ప్రస్తుతం 'కన్నప్ప' లో నటిస్తున్నాడు. ఇది తన డ్రీమ్ ప్రాజెక్టు అని ఇది వరకే చెప్పుకొచ్చాడు మంచు వారబ్బాయి. హాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ ఈ ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్నాడు. మోహన్ బాబు, ఆర్. శరత్ కుమార్,మధుబాల, బ్రహ్మానందం, రఘుబాబు, ప్రీతి ముకుందన్, శివ బాలాజీ, కౌశల్, సురేఖా వాణి, సప్తగిరి, ఐశ్వర్య తదితరులు ఈ లో నటిస్తున్నారు. సుమారు రూ. 100 కోట్లకు పైగా బడ్జెట్ తో మోహన్ బాబు ఈ ను నిర్మిస్తున్నారు.




## 'వేట్టైయాన్' సెన్సార్ పూర్తి.. రన్‌టైమ్ ఎంతంటే..?

కోలీవుడ్ స్టార్ హీరో రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'వేట్టైయాన్.' ఈ సినిమా సెన్సార్ ప్రక్రియను పూర్తి చేసుకుంది. అమితాబ్ బచ్చన్, ఫాహద్ ఫాజిల్, రానా, మంజువారియర్, రిత్విక సింగ్, దుషారా విజయన్ ముఖ్యపాత్రలు పోషించిన ఈ చిత్రానికి జైభీమ్ చిత్రం ఫేమ్ టీజే.జ్ఞానవేల్ కథ, దర్శకత్వం బాధ్యతలను అందించారు. అనిరుధ్ సంగీతాన్ని అందించిన ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ భారి ఎత్తున నిర్మించారు.నిర్మాణ కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈచిత్రం అక్టోబర్ 10న తెరపైకిరానుంది. కాగా ఇందులో రజనీకాంత్ ఇందులో ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా నటించారు. ఇటీవలే చిత్ర ఆడియోను అభిమానుల సమక్షంలో భారీ ఎత్తున నిర్వహించారు. పాటలకు మంచి స్పందన వస్తోంది.యథార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన 'వేట్టైయాన్' సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చినట్లు యూనిట్ వర్గాలు పేర్కొన్నాయి. సినిమా రన్‌టైమ్ 2:47 గంటలు (167 నిమిషాలు) ఉన్నట్లు ప్రకటించింది. కాగా వేట్టైయాన్ చిత్రానికి ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ మొదలైంది. ఓవర్సీస్‌లో కూడా బుకింగ్స్ ప్రారంభమయ్యాయి.

# 'హరిహర వీరమల్లు' కోసం
## పాట పాడబోతున్న పవన్ కళ్యాణ్.?



ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు.పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం మళ్లీ మొదలైన విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం విజయవాడలో శరవేగంగా జరుపుకుంటుంది. అలాగే మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఇదిలా వుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.ఈ మూవీలో పవన్ కళ్యాణ్ ఒక పాట పాడినట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా ఈ పాటకు సంబంధించిన షూటింగ్‌ను కూడా కంప్లీట్ చేసుకున్నట్లు సమాచారం. అయితే ఈ పాటను దీపావళి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా.. దీనిపై ప్రకటన రావాల్సి ఉంది. గతంలో పవన్ కళ్యాణ్ ఖుషి, తమ్ముడు, జానీ, గుడుంబా శంకర్, పంజా, అత్తారింటికి దారేది, అజ్ఞాతవాసి వంటి సినిమాల్లో పాట పాడి అలరించారు. అయితే హరిహర వీరమల్లు సినిమా కోసం కూడా పాట పాడుతుండడంతో ఫ్యాన్స్ పండగా చేసుకుంటున్నారు.దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# బాలయ్య కాళ్లకు నమస్కరించిన ఐశ్వర్యారాయ్..
## వీడియో వైరల్.. అందాల తారపై ప్రశంసల వర్షం

అబుదాబిలోని ఐలాండ్‌లో ఐఫా అవార్డుల కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. సెప్టెంబర్ 27 న మొదలైన ఈ ఈవెంట్ ఆదివాం (సెప్టెంబర్ 29తో ముగియనుంది. ఈ పండగ కోసం తెలుగు సినీ పరిశ్రమనుంచే కాదు బాలీవుడ్, కోలీవుడ్, శాండిల్ వుడ్, మాలీవుడ్ నుంచి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవిని 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్' అవార్డుతో



సత్కరించారు ఐఫా నిర్వాహకులు. అలాగే నందమూరి బాలకృష్ణకు 'గోల్డెన్ లెగసీ' అవార్డును ప్రదానం చేశారు. అలాగే బాలీవుడ్ అందాల తార ఐశ్వర్యరాయ్ తమిళంలో ఉత్తమ నటి అవార్డును కైవసం చేసుకుంది. మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన పొన్నియన్ సెల్వన్ 2 లో ఐశ్వర్యరాయ్ నటనకు గానూ ఈ అవార్డు వరించింది. కాగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేసే సమయంలో ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. అదేంటంటే.. ఈ అవార్డును బాలకృష్ణ తన చేతులమీదుగా ఐశ్వర్య కి ప్రదానం చేయాలని ఐఫా నిర్వాహకులు కోరారు. దీంతో అవార్డు అందుకునేందుకు స్టేజీమీదకు వచ్చిన ఐశ్వర్య అవార్డు తీసుకోవడానికి ముందు బాలయ్య కాళ్లకు నమస్కరించింది. ప్రపంచం మెచ్చిన స్టార్ హీరోయిన్ అనే విషయాన్ని కూడా పక్కన పెట్టి ఆశీర్వాదం తీసుకుంది. ఆ తర్వాతే బాలయ్య చేతుల మీదుగా అవార్డు అందుకుంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. దీనిని చూసిన అభిమానులు, నెటిజన్లు ఐష్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. గ్లోబల్ నటిగా ఆమె ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగే ఉన్నారని చెప్పడానికి ఇదే నిదర్శనమంటూ క్రేజీ కామెంట్స్ చేస్తునష్టాత్మక ఐఫా అవార్డ్స్ 2024 కోసం ఐశ్వర్య రాయ్ తన కుమార్తె ఆరాధ్య బచ్చన్‌తో కలిసి అబుదాబి వచ్చింది. కొన్ని రోజుల క్రితమే దుబాయ్ లో జరిగిన సైమా వేడుకలకు కూడా కూతురితో కలిసి హాజరైంది ఐశ్వర్యా రాయ్. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు కూడా నెట్టింట వైరల్ గా మారాయి.



## 'దేవర'.. జాన్వీకపూర్ యాక్టింగ్‌కు ఆమె బాయ్‌ఫ్రెండ్ ఫిదా

ఎన్టీఆర్ జాన్వీకపూర్ జంటగా నటించిన చిత్రం 'దేవర' . శుక్రవారం ఈ
సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది.తాజాగా దీనిని జాన్వీకపూర్
బాయ్‌ఫ్రెండ్ శిఖర్ పహరియా వీక్షించారు. జాన్వీ యాక్టింగ్‌కు ఆయన
ఫిదా అయ్యారు. ఆమె స్క్రీన్ ప్రజెన్స్‌కు మైమరిచిపోయారు. ఈ విషయాన్ని
తెలియజేస్తూ 'దేవర' నుంచి జాన్వీకపూర్ ఫొటో షేర్ చేసిన ఆయన..
"నేనేమైనా కలలో ఉన్నానా?" అని కామెంట్ చేశారు. ప్రస్తుతం ఇది నెటిజన్ల
దృష్టిని బాగా ఆకర్షిస్తోంది. మీ రిలేషన్ గురించి త్వరగా అనౌన్స్ చేయండి
అంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు.మహారాష్ట్ర మాజీ సీఎం
సుశీల్‌కుమార్ షిండే మనవడు శిఖర్‌తో జాన్వీ డేటింగ్‌లో ఉన్నట్లు
ఎంతోకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. బీటౌన్‌లో జరిగే
పార్టీలు, తిరుమలకు కలిసి వెళ్లి రావడంతో ఈ ప్రచారం జోరందుకుంది.
'మైదాన్' ప్రమోషన్స్‌లో అతడి నిక్‌నేమ్‌తో కూడిన నెక్లెస్‌ను జాన్వీ
ధరించడంతో ఆ వార్తలకు బలం చేకూరినట్లైంది. 'కాఫీ విత్ కరణ్'
కార్యక్రమంలో.. 'మీ స్పీడ్ డయిల్ లిస్ట్‌లో ఎవరి నంబర్లు ఉంటాయి?' అని
హోస్ట్ ప్రశ్నించగా తన తండ్రి, చెల్లి, శిఖర్ పేరు చెప్పారు జాన్వీ. షోలో
ఆమె ఆ పేరు చెప్పడంతో వీరిద్దరి మధ్య మంచి రిలేషన్ ఉందని పలువురు
అభిప్రాయం వ్యక్తంచేశారు.'దేవర' విషయానికి వస్తే.. ఎన్టీఆర్ హీరోగా
కొరటాల శివ తెరకెక్కించిన యాక్షన్ డ్రామా ఇది. జాన్వీకపూర్
కథానాయిక. ఇందులో ఆమె తంగం పాత్రలో కనిపించారు. సైఫ్ అలీఖాన్
ప్రతినాయకుడిగా నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ
చిత్రం తొలిరోజు మంచి వసూళ్లు అందుకున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా
సుమారు రూ.77 కోట్లు రాబట్టినట్లు టాక్.

# నిజం చెప్తున్నా.. ఇది నయా శ్రీలంక జట్టు..
## దానికి కారణం అతడే.. ఏంజెలో మాథ్యూస్ సంచలన వ్యాఖ్యలు..



శ్రీలంక జట్టు కోచ్ గా ప్రస్తుతం జయసూర్య కొనసాగుతున్నాడు. గతంలో శ్రీలంక జట్టులో అతడు కీలకమైన ఆటగాడిగా కొనసాగాడు. కెప్టెన్ గా ముందుకు నడిపించాడు.క్రికెట్ కు గుడ్ బై చెప్పిన తర్వాత ఇప్పుడు కోచ్ గా సరికొత్త అవతారం ఎత్తాడు. అవసానదశకు చేరుకున్న శ్రీలంక క్రికెట్ కు సరికొత్త నిర్దేశం చేస్తున్నాడు. యువకులకు ఎక్కువగా అవకాశాలు ఇచ్చి.. మైదానంలో చెలరేగేలా శిక్షణ ఇస్తున్నాడు. అందువల్లే శ్రీలంక విజయాలను సాధిస్తోంది. ఇటీవల ఇంగ్లాండు జట్టు లో శ్రీలంక పర్యటించింది. 2–1 తేడాతో టెస్ట్ సిరీస్ కోల్పోయినప్పటికీ.. చివరి టెస్టులో అద్భుతమైన ఆట తీరు ప్రదర్శించింది. ఫలితంగా ఇంగ్లాండ్ జట్టు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఆశలను అడియాసలు చేసింది. ఇక స్వదేశంలో న్యూజిలాండ్ జట్టుతో రెండు టెస్టుల సిరీస్ ను 2–0 తేడాతో వైట్ వాష్ చేసింది. అంతకుముందు భారత జట్టుతో స్వదేశంలో జరిగిన 3 వన్డేల సిరీస్ ను 2–0 తేడాతో దక్కించుకుంది.. ఇలా శ్రీలంక జట్టు వరుసగా విజయాల బాట పట్టడానికి ప్రధాన కారణం ఆ జట్టు కోవచ్చు జయ సూర్య అని చెప్పక తప్పదు. ముఖ్యంగా భారత జట్టుపై 27 సంవత్సరాల తర్వాత శ్రీలంక వన్డే సిరీస్ తగ్గించుకుంది. అనేక దశాబ్దాల నిరీక్షణ తర్వాత ఇంగ్లాండ్ జట్టుపై చిరస్మరణీయ టెస్టు విజయాన్ని సొంతం చేసుకుంది. 15 సంవత్సరాల తర్వాత న్యూజిలాండ్ జట్టుపై టెస్టు సిరీస్ విజయాన్ని సాధించింది..శీలంక జట్టు వరుస విజయాలు సాధిస్తున్న నేపథ్యంలో.. దాని వెనుక ఉన్న అసలు కారణాన్ని మాజీ క్రికెటర్ , శ్రీలంక జట్టు కీలక సభ్యుడు ఎంజెలో మాథ్యూస్ వివరించాడు." మైదానంలో ప్రదర్శన మాత్రమే జట్టును గెలిపించదు. డ్రెస్సింగ్ రూమ్ లో సానుకూల వాతావరణం ఉండాలి. సుహృద్భావ దృక్పథాన్ని పెంపొందించాలి.. శ్రీలంక జట్టులో వీటిని కోచ్ జయ సూర్య పెంపొందిస్తున్నారు. శ్రీలంక జట్టు పై ఆయన గణనీయమైన ప్రభావాన్ని చూపిస్తున్నారు.. క్రికెట్ డైరెక్టర్ గా, శ్రీలంక జట్టు ప్రధాన కోచ్ గా ఆయన విశ్వాసాన్ని, నమ్మకాన్ని పెంపొందిస్తున్నారు. యువ ఆటగాళ్లకు ఎక్కువగా అవకాశాలు ఇస్తున్నారు. అందువల్ల శ్రీలంక జట్టు రెట్టింపు ఉత్సాహంతో ఆడుతోంది. ఒకప్పటి జట్టు లాగా కనిపిస్తోంది. అందువల్లే వరుస విజయాలు సాధిస్తోంది. ఇలాంటి పరంపరను మరింత వేగంగా కొనసాగించాలని జట్టు ఆటగాళ్లు భావిస్తున్నారు.. ఒకప్పుడు ఆటగాళ్లు ఓటమి అంటే భయపడేవాళ్లు. ఇప్పుడు ధైర్యంగా ముందడుగు వేస్తున్నారు. వైఫల్యానికి ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. కొత్త కోచ్ నాయకత్వంలో శ్రీలంక జట్టు సరికొత్తగా రూపుదిద్దుకుంది. అందువల్లే శ్రీలంక జట్టు ఆ విధంగా పుంజుకుంది. సింగర్ ఆటగాళ్లకు సహకారం అందించడం.. యువ ఆటగాళ్లలో ప్రతిభను పెంపొందించడంలో జయ సూర్య ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. అందువల్లే శ్రీలంక జట్టు ఇలా రూపుదిద్దుతుందని" మాథ్యూస్ వ్యాఖ్యానించారు.

# విదేశీ ఆటగాళ్లకు ఇచ్చిపడేసిన బీసీసీఐ..
## టీమిండియా ప్లేయర్ల కంటే ఇకపై ఎక్కువ డబ్బు పొందలేరంతే..



ఐపీఎల్ సీజన్–18 మెగా వేలానికి సంబంధించిన బ్లూప్రింట్‌లు సిద్ధమయ్యాయి. ఈ వేలానికి ముందు మొత్తం 5 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకోవచ్చు. అలాగే ఎంపికను ప్లేయర్‌లో ఉపయోగించవచ్చు.దీని ప్రకారం, ప్రతి ఫ్రాంచైజీ మొత్తం ఆరుగురు ఆటగాళ్లను ఉంచుకోవడానికి అనుమతించను న్నారు. ఇక్కడ ఆటగాళ్లను ఉంచుకోవడానికి కొన్ని నియమాలు వర్తిస్తాయి. ఈ నిబంధన ప్రకారం ఐదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ఆటగాడికి రూ.18 కోట్లు, రెండో ఆటగాడికి రూ.14 కోట్లు, మూడో ఆటగాడికి రూ.11 కోట్లు, నాలుగో ఆటగాడికి రూ.18 కోట్లు, ఐదో ఆటగాడికి 14 కోట్లు లభిస్తాయి.అలాగే, మెగా వేలంలో కనిపించే విదేశీ ఆటగాళ్ల భారీ వేలం కూడా నిలిపివేసింది. ఎందుకంటే, గత సీజన్ ఐపీఎల్ వేలంలో కోల్ కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ మిచెల్ స్టార్క్ ను రూ.24.75 కోట్లకు కొనుగోలు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ పాట్ కమిన్స్ రూ.20.50 కోట్లు అందుకోనున్నారు.విరాట్ కోహ్లి (రూ. 15 కోట్లు), జస్ప్రీత్ బుమ్రా (రూ. 12 కోట్లు), రోహిత్ శర్మ (రూ. 16 కోట్లు), రిటైన్ చేసిన ఇతర ముఖ్యమైన ఆటగాళ్లకు తక్కువ మొత్తం లభించింది. ఇది జరిగిన వెంటనే ఐపీఎల్ వేలం నిబంధనలపై ఫిర్యాదులు వచ్చాయి. అందుకే ఈసారి విదేశీ ఆటగాళ్ల భారీ వేలానికి బ్రేక్ వేయాలని బీసీసీఐ నిర్ణయించింది.దీని కోసం కొత్త నిబంధనను అమలు చేశారు. దీని ప్రకారం ఈ వేలంలో భారతీయుల కంటే విదేశీ ఆటగాళ్లు ఎక్కువ మొత్తం పొందలేరు. అంటే ఈసారి గరిష్టంగా రూ.18 కోట్ల రిటైన్ అమౌంట్ ఫిక్స్ చేసింది. ఇంతకు మించి ఏ విదేశీ ఆటగాడినీ కొనుగోలు చేయకూడదు. మెగా వేలంలో కనిపించిన భారత ఆటగాడు రూ. 18 కోట్లకు పైగా అమ్ముడైతే.. అదే మొత్తాన్ని విదేశీ ఆటగాడు పొందే అవకాశం ఉంది.ఉదాహరణకు: ఇషాన్ కిషన్ మెగా వేలంలో కనిపించి రూ. 19 కోట్లకు అమ్ముడైతే, విదేశీ ఆటగాడికి గరిష్టంగా రూ.19 కోట్ల బిడ్డింగ్ ఉంటుంది. అంటే ఇక్కడ భారతీయ ఆటగాడు అందుకున్న గరిష్ట బిడ్డింగ్ మొత్తంపై విదేశీ ఆటగాడి గరిష్ట బిడ్డింగ్ మొత్తం నిర్ణయించనుంది.అయితే, వేలం పోటీని కొనసాగించడానికి విదేశీ ఆటగాళ్లపై భారీ బిడ్డింగ్ అనుమతించబడుతుంది. దీని అర్థం విదేశీ ఆటగాళ్లు సూచించిన గరిష్ట బిడ్ మొత్తానికి మించి బిడ్డింగ్ కొనసాగించవచ్చు. అయితే అదనపు మొత్తం బీసీసీఐ వాటాగా ఉంటుందిఉదాహరణకు: ఈ వేలంలో ఇషాన్ కిషన్ రూ.19 కోట్లు పలికాడు. దీనితో పాటు విదేశీ ఆటగాళ్ల గరిష్ట బిడ్డింగ్ మొత్తం రూ.19 కోట్లు. ట్రావిస్ హెడ్ కొనుగోలు కోసం ఫ్రాంచైజీ రూ.19 కోట్లు చెల్లించింది. బిడ్డింగ్ పూర్తయితే ఫ్రాంచైజీ రూ.19.50 కోట్లకు వేలం వేయవచ్చు. చివరగా ట్రావిస్ హెడ్ రూ.25 కోట్లకు అమ్ముడుపోతే.. ఓ భారత ఆటధికి ఇవ్వాలి.ఐపీఎల్ చరిత్రలో భారతీయుల కంటే విదేశీ ఆటగాళ్లకు ఎక్కువ రాకుండా కొత్త నిబంధన తీసుకురావడం ఇదే తొలిసారి. అందుకే ఈ మెగా వేలంలో పోటీ ఉన్నా.. టీమిండియా ఆటగాళ్ల కంటే విదేశీ ఆటగాళ్లకు ఎక్కువ లభించడం లేదు.

# కోహ్లీ కన్నా బీభత్సమైన వెజిటేరియన్..
## 156 కిమీల వేగంతో బౌలింగ్.. ఎంట్రీ ఇచ్చిన 6 అడుగులోడు..



అక్టోబర్ 6 నుంచి బంగ్లాదేశ్‌తో భారత జట్టు మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడాల్సి ఉంది. ఇందుకోసం టీమిండియాను ప్రకటించారు.15 మంది సభ్యులతో కూడిన జట్టు జాబితాను బీసీసీఐ విడుదల చేసింది. ఈ సిరీస్‌లో ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్‌కు కూడా అవకాశం కల్పించారు. గంటకు 156.7 కిలోమీటర్ల వేగంతో బంతిని విసిరి ఐపీఎల్‌లో సంచలనం సృష్టించిన మయాంక్.. తొలిసారిగా అంతర్జాతీయ వేదికపై కనిపించనున్నాడు. మయాంక్ క్రికెట్‌లోని ఎంట్రీ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. అతని తండ్రి స్వయంగా క్రికెటర్ కావాలనుకున్నాడు. కానీ, పరిస్థితుల కారణంగా అతను ఓడిపోయాడు. ఈరోజు అతని కుమారుడు మయాంక్ టీమ్ ఇండియా క్లబ్‌కు వెళ్లాడు. అక్కడ కోచ్ తారక్ సిన్హా అతని ప్రతిభను మెరుగుపర్చడంలో కీలక పాత్రచ్ తారక్ సిన్హా ప్రభు యాదవ్ వద్దకు వెళ్లమని సూచించాడు. ఈ క్రమంలో మయాంక్ వేగం, లైన్–లెంగ్త్ చూసి ఆశ్చర్యపోయారు. అతను తన ప్రతిభకు పదును పెట్టే బాధ్యతను తీసుకున్నాడు. కానీ, అతను కోచింగ్ ఫీజు తీసుకోవడానికి నిరాకరించాడు.అయితే, అతడిని ఐపీఎల్‌కు తీసుకొచ్చిన విజయ్ దహియా, విజయ్ హజారే ట్రోఫీ నెట్స్‌లో అతడు బౌలింగ్ చేయడం చూసి షాక్ అయ్యాడు. వెంటనే లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆహ్వానం పంపాడు. ఆ తర్వాత ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన అతను ఇప్పుడు టీమిండియా తరపున అరంగేట్రం చేయబోతున్నాడు. గంటకు 156.7 కిలోమీటర్ల వేగంతో బంతిని బౌలింగ్ చేసే మయాంక్.. టీమ్ ఇండియా లెజెండరీ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లి తరహాలో శాకాహారి. నాలుగేళ్ల క్రితం నాన్‌వెజ్ మానేశానని తండ్రి ప్రభు యాదవ్ తెలిపారు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918




తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| సోమవారం 30 సెప్టెంబర్ - 2024 || పేజీలు : 4

## మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ నాయకులను కలిసిన

# చిలుక మధుసూదన్ రెడ్డి









**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రం లోనే అతి పెద్ద మార్కెట్ గడ్డి అన్నారం వ్యవసాయ (పండ్లు)మార్కెట్ చైర్ పర్సన్ గా నియమించడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ ,గ్రామీణ నీటిసరపరా,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క)ను, కాంగ్రేస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ ను , మేడ్చల్ నియోజికవర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజికవర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి లను ఆదివారం ఉదయం వారి నివాసాలలో కలిసి ధన్యవాదములు తెలిపిన గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. వైస్ చైర్మన్ సిహెచ్ ,బాస్కర చారి,మార్కెట్ డైరక్టర్లు రఘుపతి రెడ్డి, నవరాజ్ ,అంజయ్య,మచ్చేందర్ రెడ్డి,జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్ ,గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్త, జైపాల్ రెడ్డి, మేకం లక్ష్మి, నరసింహ్మా, ఇబ్రహీం లను కూడ అభినందించి ఈ సందర్భంగా మార్కెట్ అభివృద్ధి కోసం సహకారం అందచేస్తామని తెలియచేయడం జరిగింది.

# ఇంచు భూమి కూడా వదలొద్దు..

# త్వరలోనే కొత్త చట్టం..

## మంత్రి కీలక ఆదేశాలు



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ప్రస్తుతం హైదరాబాద్‌లో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను నేలమట్టం చేసే పనిని హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టగా.. దాని స్ఫూర్తితోనే రాష్ట్రవ్యాప్తంగా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు.అయితే.. ఈ హైడ్రా కూల్చివేతలపై మొదట్లో మంచి రెస్పాన్సే రాగా.. ఇప్పుడు తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇలాంటి సమయంలో..మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం (సెప్టెంబర్ 29న) రోజున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తహసీల్దార్లతో మంత్రి పొంగులేటి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. తహసీల్దార్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు మంత్రి.



## పల్లె రుచులు రెస్టారెంట్ ను ప్రారంభించిన :- మాజీ ఎమ్మెల్యే



**దేవరకొండ సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పల్లె రుచులు రెస్టారెంట్ ను నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పసందైన రుచుల కోసం పల్లె రుచులు రెస్టారెంట్ సందర్శించాలని కోరారు.నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు.ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,సంకు కొండల్ రెడ్డి, రెస్టారెంట్ నిర్వాహకులు మాజీ సర్పంచ్ పాత్లవత్ పద్మదస్రు నాయక్,చింతపల్లి పుల్లయ్య, నాగవరం మహేష్, కశిరెడ్డి రవీందర్ రెడ్డి, జైహింద్ రెడ్డి,రేపని ఇదయ్య, వజిద్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరాం, వాడత్య బాలు,బొడ్డుపల్లి శేఖర్, జనార్దన్ రావు,బొడ్డుపల్లి అంతయ్య, మహేందర్, సాజిద్, వెంకటయ్య,తదితరులు ఉన్నారు

## బీసీ రిజర్వేషన్లు 42% పెంచాలని బీసీ సంఘం నాయకుల డిమాండ్




**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ :** కొండమల్లేపల్లి మండలంలోని బిసి నాయకులు సమూహంగా ఏర్పడి బీసీ రిజర్వేషన్లను 42% పెంచవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదివారం నాడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గుమ్మడవల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్ ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేశారు.

## ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన చింతచెరువుల తేజు



**చందూరు,సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ :** ఖమ్మం జిల్లా కొత్త గూడెంలో వచ్చే నేల 1.2. తేదీల్లో జరగబోయే అండర్ 17 విభాగం ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫుట్ బాల్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎన్నికైన హాలియా పట్టణానికి చెందిన విద్యార్థి చింతలచెరువు తేజు. ప్రస్తుతం తేజు చండూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కె.అర్జున్, కోచ్ లింగ్యా నాయక్ తెలిపారు.పాఠశాల సిబ్బంది తేజును ఆనందించారు.

## జన్మదిన వేడుకలలో బొట్టు శివ కుమార్



**చండూర్,సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ :** శ్రీ రేణుక ఎల్లమ్మ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో బుషి పాక సురేష్ – అలివేలు దంపతుల పుత్రిక శశిర మొదటి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదివారం జరిగిన ఈ జన్మదిన వేడుకలకు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బొట్టు శివకుమార్ హాజరై చిన్నారి శశిరను నిండు నూరేళ్లు హాయిగా జీవించాలని ఆశీర్వదించారు. జన్మదిన వేడుకలలో అంజి, గంటకంపు అశోక్, బుషిపాక శంకర్, వాసు, వెల్పర్తి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పునరావాసం కల్పించిన తర్వాతనే హైడ్రా పేదల ఇండ్లను తొలగించాలి : నారి ఐలయ్య



**దేవరకొండ సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** హైడ్రా పేరుతో తొలగిస్తున్న పేదల ఇండ్లకు పునరావాసం కల్పించిన తర్వాతనే ఇండ్లను తొలగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఆదివారం నేరేడు గుమ్మ మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తో పాటు ఆనుకొని ఉన్న జిల్లాల్లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ కుంటలు చెరువులు నాళాలు భూములు లో అక్రమంగా నేర్పించుకున్న ఇండ్లను తొలగించడం హర్షించదగ్గ విషయమే కానీ పొట్టకూటి కోసం హైదరాబాదుకు వచ్చి జీవనం గడుపుతూ తల దాచుకోవడానికి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో పేదలు వేసుకున్న గుడిసెలను పునరావాసం కల్పించకుండా ప్రత్యేక మార్గం చూపకుండా తొలగించడం అన్యాయమని వెంటనే రెండు మూడు నెలల గడివిచ్చి ప్రత్యేకమైన నివాసాలను నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి పోయిన సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో రైతులకు కూలీలకు %ూా%ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు,ఈ రాష్ట్రాన్ని పది సంవత్సరాల కాలంలో పరిపాలించిన కెసిఆర్ యువతకు ఉ పాధి కల్పించడంలో వ్యవసాయ కార్మికుల్ని రైతులని దళిత గిరిజన బలహీన వర్గాల ప్రజల్ని ఆదుకోవడంలో ఘోర వైఫల్యం చెందాడని, విమర్శించారు నీళ్లు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ కుటుంబం మాత్రమే రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత బాగుపడిందని ఈ రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని కేసీఆర్ పాలనకు విరక్తి చెందిన ప్రజలంతా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మా బతుకులు బాగుపడతాయని ఆశించి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని, గుర్తు చేశారు,అధికారంలోకీ వచ్చేముందు ఇచ్చిన హామీల్ని నేటికీ అమలు చేయడంలో నిర్లక్ష్యం జరుగుతుందని ముఖ్యంగా అధికారంలోకి వచ్చి వెంటనే రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి నేటికీ 40% మంది రైతులకు మాత్రమే మాఫీ చేశారని ఇంకా 60 శాతం మంది రైతులు రుణమాఫీ అవుతుందని ఎదురుచూస్తున్నారు వెంటనే నిబంధనలను తొలగించి కండిషన్ లేకుండా రెండు లక్షల లోపు, రైతులందరికీ రుణమాఫీ చేయాలని, అన్నారు .రైతు బంధు పథకాన్ని పంట సహాయం కింద అందిస్తా మని చెప్పినా జూన్ జూలై ఆగస్టు సెప్టెంబర్ నాలుగు నెలలు గడుస్తున్న నేటికి ఏ ఒక్క రైతుకు రైతు సహాయం అందలేదని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతుబంధు రైతుల ఖాతాల్లో వేయాలని కోరారు.ముఖ్యంగా గత ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమలు చేసింది కానీ నేడున్న ప్రభుత్వం రైతులకు బీమా పథకాన్ని అందించే విషయంలో నేటికీ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టాల్సిన భీమా రుణాన్ని చెల్లించకపోవడం మూలంగా నేడు రైతు చనిపోతే బీమా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని వెంటనే రైతు బీమా పథకాన్ని అమలు చేయాలని రైతులకు ఇచ్చిన హామీలతో పాటు వ్యవసాయ కార్మికులకు ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 12,500 రూపాయలు ఇస్తానని చెప్పారు నేటికి వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీల్ని అమలు చేయలేదు అలాగే పెన్షన్ 4000 చేస్తామని చెప్పారు అదికూడా అమలుకు నోచుకోలేదు వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల కమిటీ సభ్యుడు రాసనూరి ముత్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులునల్లా వెంకటయ్య. మండల కార్యదర్శి నాగటి నాగరాజు నాయకులు బిజిలి లింగయ్య. వో యాదగిరి. మూడవత్ తాల్యా. మేడి వెంకటయ్య. ఎడ్ల కాశయ్య. పి రవీందర్. టేకులపల్లి దానయ్య. నగేష్. జమ్రు. తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణులను అడ్డుకున్న పోలీసులు



**హైదరాబాద్,సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ :** మూసీ పరివాహక బాధితులను పరామర్శిం చేందుకు బిఆర్ఎస్ బృందం ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం హైదర్ కోటకు బయలుదేరుతుం డగా పోలీసులు అడ్డుకున్నారు.కూల్చివేసిన ఇళ్లను పరిశీలించి బాధితులతో మాట్లాడేందుకు బీఆర్ఎస్ కీలక నాయకులు సిద్ధమవు తున్నారు. ఇప్పటికే హైదర్ కోట వద్దకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం చేరుకోవడంతో తెలంగాణ భవన్ దగ్గర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీశ్ రావు, సబిత ఇంద్ర రెడ్డిలను పోలీసులు అడ్డుకోగా, పోలీసులతో బీఆర్ఎస్ నాయకుల వాగ్వాదానికి దిగారు. ఇదిలా ఉంటే గత కొద్ది రోజులుగా హైదరాబాద్ వ్యాప్తంగా హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేతలు కొనసాగుతున్న విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ తీరును, సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం హరీశ్ రావు, సబిత ఇంద్రారెడ్డి వంటి నేతల ఆధ్వర్యంలో బాధితుల పరామర్శకు బయలుదేరగా పోలీసు అడ్డుకున్నారు.

## దసరా పండగకు వూళ్లకు వెళ్లే వారికి చింతపల్లి పోలీసుల హెచ్చరిక

### - చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి. యాదయ్య



**చింతపల్లి, సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దసరా పండుగ సందర్భంగా దూర ప్రాంతాల నుండి సొంత గ్రామలకు ప్రయాణమవుతున్న ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి. నేపథ్యంలో చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ తెలిపిన విరాల ప్రకారం.దూరప్రాంతాల నుండి కారులో ప్రయాణం చేసేవారు. తప్పనిసరిగా అందరూ సీట్ బెల్ట్ లు పెట్టుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం త్రాగి వాహనాలు నడుపవద్దని,లైసెన్స్ లేని వారిని వాహనం నడుపనీయకుండా – లైసెన్స్ ఉన్న డ్రైవర్ ని పెట్టుకోవాలన్నారు. సుదూర ప్రాంతాలనుండి నుండి వచ్చేవారు మార్గమధ్యంలో అక్కడక్కడ ఆగి విశ్రాంతి తీసుకుని బయలుదేరితే మంచిదన్నారు. ఎక్కువ వేగంగా వాహనాలు నడుపకుండా స్థిరమైన వేగంతో ప్రయాణిస్తే చాలా మంచిదని తెలిపారు. బైక్ మీద ప్రయాణం చేసేవారు. బైక్ పై ప్రయాణించే వారు తప్పనిసరిగా ఇద్దరూ హెల్మెట్లు దరించండి.ఇద్దరి కంటే ఎక్కువ మంది ప్రయాణం చేయవద్దు.ఎట్టిపరిస్థితుల్లోనూ మద్యం త్రాగి వాహనాలు నడుపవద్దు.ఎక్కువ వేగంగా నడుపకుండా స్థిరమైన వేగంతో ప్రయాణిస్తే చాలా మంచిది.ఇంటి దగ్గర మీకు అత్యంత ఇష్టమైన మీ అమ్మ,నాన్న ,బందువులు మీకోసం ఎదురు చూస్తుంటారు వారి ఆశలు నిరాశలు చేయవద్దని,పండుగ ఈ సంవత్సరం పోతే వచ్చే సంవత్సరం వస్తుంది కానీ ప్రాణం ఒక్కసారి పోతే మళ్ళీ తిరిగిరాదు.ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేసి,సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని చింతపల్లి ఎస్ఐ ఈ యాదయ్య తెలిపారు

# మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం

## అందించిన సిఐటియు నాయకులు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ ప్రతినిధి :**దేశవ్యాప్తంగా ఈ నెల సెప్టెంబర్ 30 న చలో లేబర్ కమిషన రేట్ వద్ద ధర్నా కార్యక్రమం విజయవంతం చెయ్యాలని, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ కు ఆదివారం మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా సహాయ కార్య దర్శి వై.స్వప్న, జిల్లా నాయకులు చింత పట్ల ఎల్లేశ హాజరై మాట్లాడుతూ ఈకాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ,నాన్ పర్మినెంట్ ఉద్యోగ, కార్మికుల సమస్యల పై ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్య లు పరిష్కరించాలని పర్మనెంట్ చెయ్యాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, ధరలకు అనుగుణంగా వేతనం 26 వేలు ఇవ్వాలని. దహనమట్టి ఖర్చులకు రూపాయలు 50000 వేలు ఇవ్వాలని. ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం రూపాయలు 500000 లక్షలు ఇవ్వాలని,ఇబ్ర హీంపట్నం మున్సిపల్ లో నూతనంగా45 మంది కార్మికులు 4 సంవత్సరాలనుండి పని చేసే మున్సిపల్ కార్మికులకు మాత్రం 10000 వేలు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మున్సిపల్ కార్యాలయాలలో పని చేస్తున్న కార్మికులకు కొత్త పాత తేడా లేకుండా వేతనం 16500 వేలు ఇస్తున్నారు. కానీ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ అనేక సార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికి కార్మికులకు తక్కువ వేతనం ఇస్తు కార్మికులను వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. పిఎఫ్ ఈఎస్ సౌకర్యం కల్పించడం లేదు ఈ సమస్యలు పరిష్కరించాలని. లేబర్ కమిషన రేట్ వద్దా ధర్నా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్మికుల యూనియన్ సిఐటియు అధ్యక్షులు పెద్దగారి లక్ష్మయ్య , కార్య దర్శి బండారి యాదయ్య, సాయి కృష్ణ రెడ్డి వినోద్. సిహెచ్ సంతోష,కొంగర లక్షమమ్మ, ఎం. సుగుణమ్మ,మల్లేష తదితరులు పాల్గొన్నారు.



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మరణించిన సందర్బంగా హైదరాబాద్ లోని ఆయన నివాసంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, పురుషోత్తం రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి.

# దేశం మొత్తం నరేంద్ర మోదీ వైపు చూస్తుంది





**- మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీని గెలిపించాలి**

**- అందెల శ్రీరాములు.**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 శాసనసభ శాసనసభ నియోజకవర్గ ప్రతినిధి :** మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ లోని శ్రీరామ్ కాలనీలో రానున్న మహారాష్ట్ర ఎన్నికల దృష్ట్యా గణేష్ చించోలి ఆధ్వర్యంలో లాతూర్ జిల్లా కి సంబంధించిన ఓటర్ల సమావేశానికి ముఖ్య అతిథులుగా లాతూర్ జిల్లా, ఔసా నియోజకవర్గ ఎమ్మెల్యే అభిమన్యు పవర్, తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నవంబర్ 14న జరగబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ విలువైన ఓటును భారతీయ జనతా పార్టీకి వేయాలని వికసిత్ భారత్ లక్ష్యంలో భాగస్వాములు కావాలని అన్నారు. నరేంద్ర మోదీ గారు దేశానికి చేస్తున్నటువంటి సేవలను మరియు ప్రజా సంక్షేమ పథకాలను కొనియాడారు. ప్రజల ఆశీర్వాదంతో భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా మహారాష్ట్రలో అవతరించబోతుందని అన్నారు. అలాగే లాతూర్ జిల్లా ఔసా నియోజకవర్గానికి వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందాలని అభిమన్యు పవర్ మంత్రివర్గంలో స్థానం దక్కించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు కపిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోజ్, సంతోష్, సుమిత్, హరికృష్ణ, షేర్ సింగ్, ఆకాష్, శివశంకర్, ఆర్ కిరణ్, కిరణ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ‘లక్ష్మి మెగా టౌన్ షిప్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక’

## నూతన అధ్యక్షుడిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా కొండల్ ఎన్నిక



**తుర్కయంజాల్,సెప్టెంబర్ 29:(శాసన సభ ) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ 10వ వార్డు పరిధిలోని లక్ష్మి మెగా టౌన్ షిప్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక రసవత్తరంగా సాగింది. కాలనీ మాజీ అధ్యక్షులు బొగ్గ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్యానల్ ఘన విజయం సాధించింది.బ్యాలట్ పద్ధతిలో హెూరాహెూరీగా సాగిన ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా నక్కనబోయిన ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా మెండే కొండల్, కార్యదర్శిగా పెద్దపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా ఎస్. వెంకటేశ్వరరావు, కోశాధికారిగా టి. శివ శంకర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి దేంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి నూతన కమిటీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎన్ రెడ్డి, బాబురావు, సందీప్ రెడ్డి, నరేందర్ రావు, ప్రభాకర్ రెడ్డి, జంగయ్య యాదవ్, గోవింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తో ఆడుకుంటే మాయమైపోతారు

**- హిందూ ధర్మ రక్షణ మన అందరి బాధ్యత**

**- శ్రీరాములు అందెల**







**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ ప్రతినిధి :**మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మీర్పేట్ ఎక్స్ రోడ్ లో తిరుపతి లడ్డు అపవిత్రతపై వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై తన మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు కలపడం చాలా అపవిత్రమని, హిందువుల ప్రత్యక్ష దైవంగా కొలుస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని కల్తీ చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం పూర్తిస్థాయి-ంలో దర్యాప్తు చేసి వాస్తవాలు హిందూ సమాజానికి తెలియజేసి నిందితులను కఠినంగా శిక్షించాలని శ్రీరాములు డిమాండ్ చేశారు. అలాగే హిందూ ధర్మ రక్షణ మనందరి బాధ్యత అని మన సాంప్రదాయాలు, మన ధర్మాన్ని గురించి చిన్నప్పటి నుండే తల్లిదండ్రులు తమ పిల్లలకు బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మా , స్థానిక కార్పొరేటర్ గౌరీ శంకర్, కంటెస్టెడ్ కార్పొరేటర్ వెంకట్ రెడ్డి, ధ్యాసాని తిరుపతిరెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, అడ్వకేట్ అశోక్, వినోద్, హిందూ సంఘాల నాయకులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# నరసర్లపల్లి -నాంపల్లి రోడ్ వేయడానికి నిధులు మంజూరు చేయాలని

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి

**- బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడ్డటి మధు యాదవ్**



**చింతపల్లి, సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామానికి ఒక ప్రైవేటు ప్రోగ్రామ్ కోసం వచ్చిన కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ కి నెల్వలపల్లి గ్రామ బీజేపీ నాయకుడు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడ్డటి మధు మర్యాదపూర్వకంగా కలిసి, దాదాపు 16 సంవత్సరాల కింద వేసిన బిటి రోడ్ పాడైపోయి గుంతల మయంగా మారడం వలన నెల్వలపల్లి, తిర్మలపురం, ఉప్పరపల్లి ఈ మూడు గ్రామల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నసర్లపలి- నెల్వలపల్లి గ్రామం మీదుగా నాంపల్లి వరకు60 ఫీట్ల పిడబ్ల్యుడి రోడ్డు మంజూరు చేయాలని, అదేవిధంగా నెల్వలపల్లి గ్రామంలో ఎంతో మంది సొంత ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నారని, కిరాయి ఇళ్లలో లేదా ఒకటే ఇంట్లో 4 కుటుంబాలకు వుండే పరిస్థితి వున్న కారణంగా నిరుపేద ప్రజలకు ప్రధాన మంత్రి అవాస్ యోజన ద్వారా 30 ఇండ్లు ఇవ్వాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దానికి ఆయన తప్పకుండా ఈ సమస్యలపై సమీక్ష జరిపించి, వివరణ తీసుకొని అతి త్వరలో మీ 3 గ్రామల కల అయినటువంటి రొడ్డును పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ ఇవ్వడం జరిగింది. దాంతో ఆ గ్రామస్తులు మరియు పెద్దలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. వారితో పాటు స్థానిక బూత్ అధ్యక్షులు తుళ్ళ రామకృష్ణ, బొంత నరేష్, నాయకులు కడారి మల్లయ్య, వీరమల్లి, సురేష్, సురేందర్, శివ, హిమనియల్, భరత్, మహేష్, వెంకట్ రెడ్డి, గిరి,రాము, దేవేందర్, గణేష్, వేణు, గణేష్, శ్రీను, జగన్ తదితరులు పాల్గొన్నారు..

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు: సిఐ



**నిర్మల్,(శాసనసభ ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని జయశంకర్ చౌరస్తాలో ఆదివారం పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేని ద్విచక్ర వాహనాలు, నంబర్ ప్లేట్ లేని వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

# అచ్చంపేట్ నియోజకవర్గ జిల్లా ఎన్నికల సన్నాహక సమావేశం

## - ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం ఎన్నికల సన్నాహక సమావేశం అచ్చంపేటలో ఆదివారం నిర్వహించారు. అచ్చంపేట నియోజకవర్గ సగర సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల ప్రతినిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ శ్రీ మోడల ఆంజనేయులు సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఉన్న అన్ని గ్రామ కమిటీలు పటిష్టమైన నాయకత్వం జిల్లాలు రావడం కోసం మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. సగర జాతి ఆర్థికంగా రాజకీయంగా ముందడుగు వేసే క్రమంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో సగరులు పోటీ చేయాలని పిలుపునిచ్చారు. మరింత సంఘటితమై ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ ఫలాలను సాధించుకోవడం కోసం ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తు తరాల మేలుకొరకు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాలలో నాయకులు సేవ దృక్పథంతో పని చేయాలని తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా సగర సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలలో ప్రతి గ్రామం నుంచి సగరులు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సన్నాహక సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సగర, వేముల వెంకటయ్య సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వివేకానంద సగర, జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు భీమయ్య సగర, జిల్లా మాజీ కోశాధికారి పద్మయ సగర, జిల్లా ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్లు వెంకటయ్య సగర, వెంకటేష్ సగర, పడకంటి రాజు సగర, సీనియర్ సంఘ నాయకులు సుధాకర్ సగర, గోవర్ధన్ సగర తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న పెద్ద చెరువు..



**చిట్యాల, సెప్టెంబర్ 29:( శాసనసభ ) :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పెద్ద చెరువు కొన్ని సంవత్సరాల తరువాత ఇప్పుడు సంపూర్ణంగా నిండి అలుగు పరుతున్న సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ శాఖ తరపున పెద్ద చెరువుకు రక్తతర్పణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరూరి శ్రీశైలం, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ బొంతల రామకృష్ణారెడ్డి, రైతుబంధు సమితి మండల మాజీ చైర్మన్ దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి,వార్డు సభ్యులు నాతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పథకాలు సాధించిన గిరిజన గురుకుల విద్యార్థులు




**కామారెడ్డి, (శాసనసభ ప్రతినిధి ) :** కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ఆదివారం నిజామాబాద్ జిల్లా మంచిప్పలో నిర్వహించిన రెజ్లింగ్ పోటీలో అండర్ 14 విభాగంలో కుమల మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం, అండర్ 17 విభాగంలో కళ్యాణ్ జయపాల్ ద్వితీయ స్థానాలలో నిలిచి వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 శాసనసభ న్యూస్ ప్రతినిధి**

అనాజ్ పూర్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ముస్లిం సోదరులు పవిత్రంగా బావించే నూతన మజిద్, కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు చిలుక మధుసూదన్ రెడ్డిని ఆత్మీయంగా శాలువాలతో సత్కరించడం జరిగింది.




శాసనసభ
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన తెలంగాణ శాసనసభ
తెలుగు దిన పత్రికలో ఈ ప్రాంతాల్లో వార్తలు
సేకరించడానికి విలేకరులు కావలెను.
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

నల్గొండ జిల్లాలో ఖాళీగా ఉన్న డేట్ లైన్లు

నల్గొండ జిల్లా: చందంపేట, డిండి, పి.ఏ.పల్లి, నాంపల్లి, మర్రిగూడ, గుర్రంపోడు, చందూర్, మునుగోడు, హాలియా, పెదవూర, నిడుమనూరు, నల్గొండ, కనగల్, మిర్యాలగూడ, త్రిపురారం, కట్టంగూర్, తిప్పర్తి, నకిరేకల్ తదితర ప్రాంతలలో పనిచేయుటకు ఆసక్తిగల వారు క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించండి.

తెలంగాణ శాసనసభ దినపత్రిక నెట్‌వర్క్ ఇంచార్జ్ వెంకటేశ్
సెల్: 9949360937,9100900931